




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 324 | ది. 9-3-2026 | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 324 | Date : 9-3-2026 | Monday | Pages : 8 | Rs.1/- |


# 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్

- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి
- వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం
- వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు
- పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు చర్యలు
- స్వయం సహాయ సంఘాలకు రూ.10,100 కోట్ల మెగా చెక్కు అందజేసిన సీఎం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి,మార్చి 8 (వార్తాప్రభ) :** ఈ ఏడాదిలో మరో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలు చేశామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటి నుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్ష అని సీఎం అన్నారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్ వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి 'స్వయం ఏపీ' లోగోను ఆవిష్కరించారు. ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ.10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు..** 'తెలుగింటి ఆడపడుచులకు, దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నా. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ఆరాధించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదు. ముఖ్యమంత్రిగానే కాదు..వ్యక్తిగతం గానూ ఆడబిడ్డలనూ అభిమానిస్తా. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి హక్కులు, న్యాయం, చర్యలు అనే కొత్త థీమ్‌ని ప్రవేశపెట్టారు. మహిళా హక్కులు కాపాడటం, చట్టపరంగా న్యాయం చేయడం, వారి ఉన్నతికి చర్యలు తీసుకోవడం ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేలా థీమ్‌ను తీసుకున్నాం. మంత్రివర్గంలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. దేశ అధ్యక్షురాలిగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మన ఆడ పడుచే. ఏటా బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనకు మారుపేరు మహిళలు. కుటుంబానికి వచ్చిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించే మన మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు. త్వరలో ఏపీ హైకోర్టుకు చీఫ్ జస్టిస్ కూడా మహిళే రాబోతున్నారు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మహిళా సాధికారతకు బాటలు వేసింది ఎన్టీఆర్..** 'కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికే పనిచేస్తోంది. 2019-2024 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగి తీవ్రంగా నష్టపోయాం. పేదలకు న్యాయం చేయాలి, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తేవాలని కూటమిగా ఏర్పడ్డాం. మహిళలకు శక్తి సామర్థ్యాలను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మహిళల పేరుపైన మీద ఇంటి స్థలాలు, రుణాలు, సంక్షేమ పథకాలను ఇస్తున్నాం. మొదటగా ఆడబిడ్డలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలా సమాన హక్కు ఇచ్చారు. విద్యలో మహిళలను ప్రోత్సహించేందుకు పద్మావతీ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దానికి కొనసాగింపుగా కళాశాలల్లో, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు దీనికి సిద్ధంగా ఉండాలి. మహిళకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెడితే కొందరు వ్యతిరేకించారు. అయినా ఆడబిడ్డలు పైకి రావాలనే ఉద్దేశంతో ముందుకెళ్లాను. మగవాళ్ల కంటే ఎక్కువ ఆదాయం మహిళలు ఆర్జిస్తున్నారు. 1997లో ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే ఆలోచించి ఆడపిల్లల సంరక్షణ పథకం తెచ్చి రూ.5 వేలు డిపాజిట్ చేశాం. స్కూల్‌కు వెళ్లే 8, 9,10 తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించాను' అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**స్త్రీశక్తి ద్వారా ఇప్పటికి 50 కోట్ల బస్సు ప్రయాణాలు..** డ్వాక్రా, మెప్మా సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. . గృహ హింసపై డ్వాక్రా సంఘాల్లో చర్చ జరగాలి. ప్రతీ ఇంట్లో ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలది. ఎంతమంది బిడ్డలున్నా తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చి మహిళల్ని గౌరవించాం. స్త్రీశక్తి పథకంతో బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటికి 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. దీపం పథకంతో మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు 3 సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తున్నాం. అమెరికా-ఇరాన్ యుద్ధం మన మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో సిలిండర్ ధర పెరిగినా ఆడబిడ్డలకు ఉచితంగానే అందిస్తాం. గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పాం. ఇప్పటికి 1,12,686 మంది మహిళలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారు. డ్వాక్రా సభ్యులు, మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తారని, దీనివల్ల బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**స్వయం బ్రాండ్లకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అవుతా..** 'ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని సంకల్పించాం. మన ఆడబిడ్డలు ఏదైనా మంచి పని కోసం సంకల్పం తీసుకున్నారంటే అది సాధించే వరకు వదలరు. 'స్వయం ఏపీ బ్రాండ్'ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియోగించుకోవాలి. అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది ఉన్న డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది వినియోగించుకుంటారు. మన బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుంది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను.

# ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్‌లో రోల్ మోడల్ గా తెలంగాణ

- భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు 'ట్రిపుల్ టీ' వ్యూహం
- నేరాల జరగకముందే అడ్డుకునేలా 'ప్రెడిక్టివ్ పోలీసింగ్'కు ప్రాధాన్యం
- 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మార్చి 8 (వార్తాప్రభ) :** 'ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పోలీసింగ్ లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు 'ట్రిపుల్ టీ'(టెక్నాలజీ, ట్రస్ట్, టాలెంట్) వ్యూహంతో ముందుకెళుతున్నామన్నారు. ఆదివారం ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో పోలీస్ ఉన్నతాధికారులకు 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026' పేరిట నిర్వహించిన ప్రత్యేక కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఒకప్పుడు పోలీసింగ్ అంటే కేవలం శాంతి భద్రతల పరిరక్షణ మాత్రమే, ఇప్పుడు డేటా సెక్యూరిటీ, డిజిటల్ ట్రస్ట్ గా రూపాంతరం చెందిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా క్రైం కూడా భౌతిక సరిహద్దులను దాటి డిజిటల్ రూపంలోకి విస్తరించిందన్నారు. డీప్‌ఫేక్ వీడియోలు, వాయిస్ క్లోనింగ్, ఆటోమేటెడ్ ఫిషింగ్ స్కామ్‌లు పోలీసులకు పెను సవాల్‌గా మారాయన్నారు. ప్రస్తుతం నేరగాళ్లకు ఆయుధాలతో పనిలేదని, స్మార్ట్ ఫోన్, డేటా, డిజిటల్ ఐడెంటిటీస్ తో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఒక్క 2024లో దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,845 కోట్లు కొల్లగొట్టారని, అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 206 శాతం ఎక్కువన్నారు. సైబర్ బాధితుల్లో నిరక్షరాస్యుల కంటే అక్షరాస్యులే అధికంగా ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ప్రొఫెషనలిజం, ఆపరేషనల్ రెడీనెస్, లీడర్‌షిప్, ఇన్నోవేషన్, కొలాబరేషన్ , ఎథిక్స్ తో కూడిన ఫ్యూచర్ రెడీ పోలీసింగ్ ఆవశ్యకమన్నారు. ఇప్పటికే టెక్నాలజీ ఎనేబుల్డ్ పోలీసింగ్ లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో డేటా అనలిటిక్స్, ఏఐ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో నేరాల జరగకముందే అడ్డుకునే 'ప్రెడిక్టివ్ పోలీసింగ్'కు పెద్దపీట వేస్తామన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్నప్పుడే అసలైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. నక్సలిజంపై పోరాటంలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు స్మరించుకున్నారు. వారి త్యాగం వృథా కాలేదన్నారు. కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష భిష్త్, రిటైర్డ్ డీజీపీలు హెచ్ జే దొర, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో సగం కాదు.. అవకాశాల్లో సగం కావాలి

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,మార్చి 8 (వార్తాప్రభ) :** మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక క్లాత్ మర్చంట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలు, అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవా నికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. 2026 సంవత్సరానికి ఇచ్చినప్పుడే పొందగలం అనే నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్నారని తెలిపారు. మహిళలకు తగిన అవకా శాలు కల్పిస్తే సమాజం మొత్తం లాభపడుతుందని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, విద్య, నైపుణ్యాబి .వృద్ధి మరియు సమానత్వం సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని సౌమ్య తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రూ.90,859.54 కోట్లతో మహిళా పక్షపాత బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ప్రభుత్వ మహిళా సంక్షేమానికి ఉన్న కట్టుబాటుకు నిదర్శనమన్నారు. మహిళలు కేవలం సాయం కోరే స్థాయి నుంచి వ్యవస్థను నడిపించే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూ.38,000 కోట్ల రుణ-సాయంతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090.74 కోట్ల సహాయం అందిస్తు న్నామని తెలిపారు. 'స్త్రీశక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు, ప్రయాణ స్వేచ్ఛ కల్పించబడిందన్నారు. అలాగే 'దీపం' పథకం ద్వారా 1. 08 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని పేర్కొ న్నారు. ఉపాధి అవకాశాల విషయంలో కూడా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తోందని, మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళా టీచర్లు ఎంపిక కావడం, పోలీస్ శాఖలో 993 మంది మహిళా కానిస్టే బుళ్లు నియమితుల వడం నారీశక్తి ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కోసం జరుగుతున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. కుట్టు మిషన్ల పంపి ణీ, ఇటుకల తయారీ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా అనేక మహిళలకు ఉపాధి మార్గాలు చూపుతున్నారని అన్నారు. మన నియోజకవర్గ మహిళలు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారని సౌమ్య ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డ్వాక్రా మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు ప్రారంభించి రాష్ట్రస్థాయి అవార్డులు పొందడం గర్వకారణమన్నారు. అలాగే స్వచ్ఛంద కార్యక్రమం కింద రూఫ్ గార్డెన్స్‌లో ప్రతిభ చూపిన స్థానిక మహిళకు అవార్డు రావడం విశేషమన్నారు. చివరగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ "ఆకాశంలో సగం కాదు.. అవకాశాల్లో సగం కావాలి" అని పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఒక మహిళా ప్రజాప్రతినిధిగా మీ అభివృద్ధి కోసం ఎప్పటికీ కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, స్టేట్ మిట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇంటిమాల ప్రవీణ,వివిధ శాఖల మహిళా అధికారులు, మున్సిపల్ కమిషనర్, కూటమి నేతలు మహిళలు పెద్దఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.

# నూజివీడు బార్ అసోసియేషన్ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

- గౌరవ మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులకు ఘన సన్మానం





**నూజివీడు, మార్చి 8 (వార్తాప్రభ) :** "నారీ శక్తి సమాజానికి ప్రేరణ – మహిళల పురోగతి దేశ పురోగతి" అనే నినాదంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నూజివీడు బార్ అసోసియేషన్ హాల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. న్యాయవాది పరిషద్ – నూజివీడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయ వ్యవస్థలో విశేష సేవలు అందిస్తున్న మహిళా న్యాయమూర్తులను మరియు మహిళా న్యాయవాదులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలలో

**ముఖ్య అతిథులుగా మహిళా న్యాయమూర్తులు..** 15వ ఏడీజే శ్రీమతి శైలజ గారు, పి.డి.ఎం శ్రీమతి శివపార్వతి గారు, ఫస్ట్ ఏడీఎం శ్రీమతి అనూష గారు, సెకండ్ ఏడీఎం శ్రీమతి శిరీష గారు పాల్గొని, న్యాయవాది పరిషద్ సభ్యుల నుండి సన్మానాన్ని స్వీకరించారు. సమాజానికి న్యాయం చేకూర్చడంలో మహిళలు పోషిస్తున్న పాత్రను వారు ఈ సందర్భంగా కొనియాడారు.

**అభివృద్ధికి మహిళా శక్తి వెన్నెముక:...** ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది పరిషద్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు శ్రీ వై. హరిబాబు, సీనియర్ సభ్యులు శ్రీ వై.ఎస్. దొరై లు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, ముఖ్యంగా న్యాయవ్యవస్థలో వారి నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. మహిళల రక్షణ మరియు హక్కుల సాధనలో న్యాయమూర్తులు అందిస్తున్న సేవలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ ఏడీజే కోర్టు న్యాయవాది పరిషద్, జనరల్ సెక్రటరీ సి.హెచ్. తేజా చంద్, సెక్రటరీ ఎం. వీరభద్రరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. రామకృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి. అనిరుధ్, ఇతర న్యాయవాది పరిషద్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా న్యాయవాదుల సేవలను స్మరించుకుంటూ, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.


**BEFORE THE MOTOR VEHICLE TRIBUNAL CUM XI ADDL. DISTRICT & SESSIONS JUDGE, KRISHNA, GUDIVADA.**

**M.V.O.P. NO.15/2025**

Between :

తాడిశెట్టి వెంకటరత్నం, భర్త లేటు సుబ్రహ్మణ్యం పామర్రు మరియు ముగ్గురు ------పిటీషనర్లు

మరియు

మాదిరెడ్డి శివకుమార్, తండ్రి వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 33 సం.లు ఆటోడ్రైవరు, డోరు నెం.1-40-1, కొండిపర్రు గ్రామం, పామర్రు మండలం, మరియు యిరువురు. ------1వ రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి అర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.1కి నోటీసును పేపర్ పబ్లికేషను ద్వారా సర్వ్ చేయుటకు యం.వి.ఒ.పి నెం.15/2025ను ది.27-3-2026కి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన 1వ రెస్పాండెంట్ స్వయంగా గాని, వారి అడ్వకేటు వారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరు కావలెను.

అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషను 1వ రెస్పాండెంటు పరోక్ష మందు వారికి వ్యతిరేకముగా తీర్మానించబడునని యిందుమూలమగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డురు ప్రకారం)

**ఇట్లు : కె.వి.రామకృష్ణారెడ్డి, LLB**

**అడ్వకేట్, గుడివాడ. సెల్ : 9490881180**

గుడివాడ,

తేదీ : 06-03-2026



**మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా కోర్టులో కృష్ణాజిల్లా, గుడివాడ**

**I.A.No : 114/2021 in AS /2020**

Between :

1) ఉప్పలేటి మరియమ్మ మరియు ఒకరు ------పిటీషనర్లు

మరియు

1) మెండ కనకయ్య **(Died)**

2) **The M.R.O,** గుడివాడ, గుడివాడ రూరల్ మండలం

మరియు 9 మంది ------రెస్పాండెంట్లు

**రెస్పాండెంటు నెం:5** : మెండా నాగరాజు తండ్రి కనకయ్య, హిందువు, వయస్సు 60సం॥, నాగవరపుపాడు, గుడివాడ

**రెస్పాండెంటు నెం : 9 :** దాసరి వెంకటేశ్వరమ్మ భర్త ప్రబుదాస్, హిందువు, వయస్సు 50సం॥, నాగవరపుపాడు, గుడివాడ

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి అర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.5 మరియు 9 వారికి నోటీసును పేపరు ప్రకటన ద్వారా సర్వ చేయించుటకు పిటీషన్‌ను ది.1-4-2026వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన 5 మరియు 9 రెస్పాండెంట్లు స్వయంగా గాని వారి అడ్వకేటు గారి ద్వారా గాని ఉదయం 10:30 గం॥ పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ 5 మరియు 9 రెస్పాంటెంట్లు పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయుటమైనది.

**(శ్రీ కోర్టు వారి అర్డరు ప్రకారం)**

**ఇట్లు : ఎం.మధు బాబు, అడ్వకేట్, గుడివాడ**



**ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ**

**ఇ ప్రొక్యూర్ మెంట్ నోటీసు**

ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా తరకటూరు గ్రామం, గూడూరు మండలం, కృష్ణాజిల్లా నందు గల శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయము నందు వాహనశాల నిర్మించుటకు మరియు దేవాలయమునకు పెయింటింగ్ వేయుటకు రూ.12.50 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

**ఇట్లు : కార్యనిర్వహణ అధికారి**

## వణుకూరి వారి ఇంట ఘనంగా వివాహ వేడుక



**గుంటూరు, మార్చి 8 (వార్తాప్రభ) :** ప్రముఖ వాణిజ్యవేత్త గుంటూరు – గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీ వాస్తవ్యులు శ్రీ వణుకూరి వెంకట సుబ్బారెడ్డి – మాధవి దంపతుల ఏకైక పుత్రుడు చి. జై శ్రావణ్ కుమార్ రెడ్డి – బాపట్ల జిల్లా చుండూరు మండలం మోదుకూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ అన్నపురెడ్డి శశిభూషణరెడ్డి (లేటు) – శ్రీమతి శ్రీ కల్పవల్లి దంపతుల ఏకైక పుత్రిక చి.ల. సౌ నాగ సాయి దుర్గ ల వివాహం శనివారం రాత్రి ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్ –1 వి ఎ ఆర్ గార్డెన్స్ ముత్యాలపందిరి లో వైభవోపేతంగా జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మరియు వివిధ రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 1981 -82 పూర్వ విద్యార్థునుల అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,మార్చి 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని కే పి ఆర్ కన్వర్షన్ హాల్ నందు 19 81– 82 పదవ తరగతి చదివిన విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థునులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కేకు కట్ చేసి కే పి ఆర్ కన్వర్షన్ హాల్ యజమానురాలు తోటి విద్యార్థిని అయిన అలివేలు మంగతయారుకు సుగుణ అందించారు. అనంతరం ఆటపాటలతో అలరించారు. ఇదే కార్యక్రమంలో 8వ ఆత్మీయ సమావేశాన్ని కూడా నిర్వహించడం జరిగింది.

## వికాస్ ప్రాంగణ ఎంపికలకు సర్వం సిద్ధం



**విస్సన్నపేట,మార్చి 8 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ ఫార్మసీ పీజీ కళాశాలలో ఈ నెల 14వ తేదీన ప్రముఖ ఔషధ సంస్థ నాట్కో ఫార్మా లిమిటెడ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు వికాస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ ఎన్. నర్సి రెడ్డి తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఎం.ఎస్.సి కెమిస్ట్రీ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేసిన అభ్యర్థులు అర్హులని ఆయన చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849553107 నంబర్‌ను సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి పూటీ లాగుడు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ప్రారంభం



**కోడూరు, మార్చి 8 (వార్తాప్రభ) :** కోడూరులో రాష్ట్రస్థాయి పూటీ లాగుడు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు అవనిగడ్డ సిఐ యువకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కోడూరు శివారు స్వతంత్ర పురం నందు పసుపులేటి రాము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో ముందుగా న్యూ జూనియర్ విభాగం పూటీ లాగుడు ప్రదర్శన ప్రారంభమైనది. ఈకార్యక్రమంలో కోడూరు మండల కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, మర్రె గంగయ్య,కోడూరు ఎస్ ఐ చాణిక్య గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు లేనిదే సృష్టి లేదు

- మహిళా దినోత్సవ వేడుకల్లో ఘన నివాళి.
- నేటి సమాజంలో మహిళా సేవలు వెలకట్టలేనివి
- సీనియర్ ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్

**నూజివీడు,మార్చి 8 (వార్తాప్రభ) :** నేటి ఆధునిక కాలంలో మహిళలు అడుగుపెట్టని రంగమంటూ ఏదీ లేదని, అంతరిక్షం నుంచి అట్టడుగు స్థాయి వరకు ప్రతిచోటా తమదైన ముద్ర వేస్తున్నారని సీనియర్ ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్ అన్నారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**స్త్రీ శక్తికి ఘన వందనం..** ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్త్రీ లేనిదే సృష్టి లేదని, కేవలం ఒక రోజు మాత్రమే కాకుండా ఏడాది పొడవునా మహిళల సేవలను గుర్తించి, వారిని గౌరవించడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను కొనియాడుతూ, పాఠశాల విద్యలో వారి అంకితభావాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**30 మంది మహిళా ఉపాధ్యాయులకు ఘన సత్కారం..** వేడుకల్లో భాగంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 30 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, జ్ఞాపికలను అందజేశారు. వారి నిరంతర కృషిని సభ కొనియాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు రామారావు, సునీల్, శ్యామ్, సతీష్ తదితరులు ప్రసంగిస్తూ మహిళా శక్తి గురించి ప్రశంసించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల ఆరోగ్యం - సాధికారత కోసం వాక్‌థాన్

### ఐఎమ్ఎ-- రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.



**కాకినాడ,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ,రోటరీ క్లబ్ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం,సాధికారత కోసం వాక్‌థాన్ ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. గివ్ అండ్ గైన్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ వాక్‌థాన్ భానుగుడి జంక్షన్ నుండి రంగరాయ మెడికల్ కాలేజీ వరకు సాగింది. ముఖ్య అతిథులుగా కర్రి పద్మశ్రీ , ఎమ్మెల్సీ,డా. పి పద్మ శశిధర్ , ప్రాంతీయ వైద్య ఆరోగ్య సేవల సంచాలకులు హాజరయ్యారు. గౌరవ అతిథిగా సీహెచ్ లక్ష్మి ,జిల్లా మహిళా,శిశు సంక్షేమ,సాధికారత అధికారి పాల్గొన్నారు. రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.విష్ణు వర్ధన్,వైస్ ప్రిన్సిపాల్ డా.శశి,వార్డెన్ డా. లలిత పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. ఈ వాక్ థాన్‌లో సుమారు 500 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ, రోటరీ క్లబ్ కాకినాడ సభ్యులు, రంగరాయ మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఆర్కే నర్సింగ్ కళాశాల,ఆదిత్య నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళల ఆరోగ్యం,భద్రత, గౌరవం,సమానత్వం, సాధికారతపై సమాజంలో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ఐఎమ్ఎ కాకినాడ మహిళా విభాగం చైర్‌పర్సన్ డా. ఎ.ఎల్. సత్యవతికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ కాకినాడ అధ్యక్షులు డా. కాదా వెంకట రమణ, ఇమ్మీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ డా.మోకా పవన్ కుమార్, సెక్రటరీ డా.ఎస్. సి. హెచ్.ఎస్. రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు డా.మాధవి, డా.రజని దీప, డా. భానుమతి పాల్గొన్నారు.ఈ వాక్‌థాన్ మహిళల ఆరోగ్యం మరియు సాధికారతపై సమాజానికి బలమైన సందేశాన్ని అందించిందని నిర్వాహకులు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా





**విస్సన్నపేట,మార్చి 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో రైజ్ సెంటర్ (రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ & ఎంటర్ ప్రేన్యూర్షిప్) ఆధ్వర్యంలో గుంటుపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో మహిళా ఆవిష్కరణల ప్రదర్శన (విమెన్ ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్) నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తరఫున రెండు ఇన్నోవేషన్ స్టాళ్లను ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు.వ్యవసాయ ఇంజినీరింగ్ విభాగం నుండి నేచురల్ క్రంచ్ మరియు సోలార్ డ్రైయర్ ప్రాజెక్టులు ప్రదర్శించబడగా ఈసీఈ విభాగం నుండిఏఐ హుండీ విజన్ సేఫ్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ వినూత్న ప్రాజెక్టులు సందర్శకుల నుండి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీ షా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, 20 అంశాల ప్రోగ్రాం కమిటీ చైర్మన్ లంకా దినకర్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను వినూత్న ఆలోచనలను అభినందించారు. ఈ సందర్భంగా వికాస్ కాలేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్. కీర్తి రెడ్డి మహిళలు విద్య, ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక రంగాలలో ముందుకు రావాలని ప్రోత్సహిస్తూ ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉన్న అధ్యాపకులు డా. జె. పవన్ సాయి డా. డి. ఆనంద్ బాబు విద్యార్థులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.

## డా. మయూరి శ్యామ్ దాతృత్వం తో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- గురుకులంలో పనిచేస్తున్నటువంటి టీచింగ్ నాన్ టీచింగ్ వారికి పోటీలు మరియు బహుమతులు ప్రధానం





**గూడూరు,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ బి.శ్యామసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులం నందు అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బందికి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మినీ గురుకులం హెచ్ఎం కె వి రజిని కుమారి మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మయూరి శ్యామ్ యాదవ్ కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు,స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదని అందుకే ప్రతి ఒక్క స్త్రీ మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు అని చెబుతున్నా అన్నారు.తను చేయు సేవా కార్యక్రమాలకు నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి వనమ్మ, కృష్ణయ్యల దీవెనలతో పాటు ఆ దేవదేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు, మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్,మినీ గురుకులం హెచ్ఎం కె వి రజిని కుమారి, కె లావణ్య , కె లలిత , హేచ్ చంద్ర , జి నాగూరమ్మ , ఆర్ వనమ్మ, రాజేశ్వరమ్మ, అంకమ్మ , రమణమ్మ , పద్మావతి ,మరియు మినీ గురుకులంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయునులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు పరీక్షలకు స్టేషనరీ ఉచితంగా పంపిణి

**ఇబ్రహీంపట్నం,మార్చి 8 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాణావతు చక్రి, జనరల్ సెక్రెటరీ జటా వత్తు రాంబాబు ఆదేశాల మేరకు కొండపల్లి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల 40 మంది విద్యార్థులకు, విస్సన్నపేట బాయ్స్ 18 మంది విద్యార్థులకు, మైలవరం గర్ల్స్ 40 విద్యార్థులకు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాణావతు శ్రీనివాసరావు పదో తరగతి పదవ తరగతి పరీక్షలు రాయటానికి ప్రిపేర్ అవుతున్న 102 విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు అందజేయడం జరిగినది, పిల్లలకు పరీక్షల గురించి దిశా నిర్దేశం చేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జటావత్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా జనరల్ సెక్రెటరీ ధారావత్ బాలాజీ, బాలాజీ, రాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి ప్రతిభ కనబరిచిన లింగారెడ్డి పాలెం విద్యార్థులు



**కోడూరు,మార్చి 8 (వార్తాప్రభ) :** జిల్లా విద్యాశాఖ వారు మచిలీపట్నం నందు నిర్వహించిన విజ్ఞాన వారోత్సవాలలో లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనపరిచి నట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శివప్రసాద్ తెలిపారు. శనివారం మచిలీపట్నం మున్సిపల్ పార్క్ హై స్కూల్ నందు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ఎడ్యుకేషన్ అంశాలపై పోటీలు నిర్వహించగా లింగారెడ్డి పాలెం విద్యార్థులు కడవకొల్లు లాలిత్య, కడవకొల్లు హేమంత్, అప్పికట్ల కీర్తి, జరుగు ఈర్షిక జిల్లాస్థాయి ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలలో నిలిచి మచిలీపట్నం ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, జిల్లా సైన్స్ అధికారి జాకీర్ అహ్మద్ చేతుల మీదగా బహుమతులు అందుకున్నట్లు హెచ్ఎమ్ తెలిపారు.

## శ్రీవాణి విద్యాసంస్థలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జి.కొండూరు(చెవుటూరు),మార్చి 8 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామ శివారు శ్రీవాణి విద్యాసంస్థలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం–2026 వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు శ్రీవాణి విద్యాసంస్థల చైర్మన్ కొల్లి రవికుమార్,సెక్రటరీ భాస్కర జ్యోతి చేతుల మీదగా బహుమతులు అందజేశారు.అనంతరం చైర్మన్ కొల్లి రవికుమార్ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందుం డాలని,ప్రతి విషయాలలో స్త్రీలు ప్రధాన పాత్ర వహించాలని సూచించారు. మున్ముందు రోజుల్లో స్త్రీ శక్తిని ఈ ప్రపంచానికి ఇంకా తెలియజేయాల న్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నలిగల ఉషారాణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు ఘన సత్కారం



**పెనుగంచిప్రోలు, మార్చి 8 (వార్తాప్రభ) :** రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ నందిగామ డివిజన్ జగ్గయ్యపేట డివిజన్ గ్రామీణ వైద్యుల ఉచిత వైద్య మెగా క్యాంపు తిరుపతమ్మ చిన్న తిరునాళ్ళ ల్లో ఐదో రోజు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా గ్రామీణ వైద్యులు సేవలందించారు. వారికి మెడికల్ ఆఫీసర్ అమరయ్య నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామీణ వైద్యులను ఘనంగా సత్కరించారు ఈ ఐదు రోజుల్లో క్యాంపు నిర్వహించిన గ్రామీణ వైద్యులకు సహకరించిన భక్తులకు ఆలయ కమిషనర్ బి. మహేశ్వర రెడ్డి కి ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు ఆలయ సిబ్బందికి అందరికీ మా అభినందనలు తెలియజేసుకుంటూ ఈరోజు ఈ క్యాంపు ముగిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది మరియు నందిగామ ఎస్పిపి మన గ్రామీణ వైద్యులు ప్రశంసించినారు...

# సుస్థిర జీవనాన్ని కొనసాగిద్దాం

### – పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : పి. నీలకంఠం

**కాకినాడ,మార్చి 8 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలమని, అందుకోసం ప్రతి ఒక్కరూ సుస్థిర జీవన విధానాలను అవలంబించాలని ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సమన్వయకర్త పి. నీలకంఠం పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో గోదావరి ప్రాంతీయ స్థాయి పర్యావరణ విద్య అవగాహన కార్యక్రమం స్థానిక వివేకానంద పార్కు శాఖ గ్రంథాలయం, కాకినాడలో ఆదివారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎం. శ్రీనివాస్ వినిల్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యం పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో ఎకో క్లబ్‌ల కార్యకలాపాలు ఎంతో కీలకమని తెలిపారు.కాజలూరు మండలం విద్యాశాఖాధికారి డి. దెవేద్



మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న చర్యల ద్వారా పెద్ద మార్పులు తీసుకురాగలరని,చెట్ల నాటకం,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. లైబ్రేరియన్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పర్యావరణ గీతాలతో అందరిని ఆకట్టుకోగా, ప్రముఖ పప్పెట్రీ శిక్షకుడు పిల్లి గోవిందరాజు జీవ వైవిధ్యంపై నిర్వహించిన పప్పెట్రీ ప్రదర్శన అందరినీ అలరించింది. ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ ఎం.సత్యనందం, విద్యార్థులు టీ పొడి వ్యర్థాలు, ఇతర పదార్థాలతో రూపొందించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమావేశం విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే కాక సమాజంలో సుస్థిర అభివృద్ధికి ప్రేరణనిచ్చిందన్నారు. ఈ ప్రాంతీయ స్థాయి సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిపి మొత్తం 126 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన వేస్ట్ టు బెస్ట్ నమూనాలు, పర్యావరణ ఫోటో ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన అవగాహన కల్పించబడింది.

## ఇస్కాన్ ఆలయం నిర్మాణం తో ఆధ్యాత్మిక సేవలు, వేద విద్య,గోశాల లు అందుబాటులోకి వస్తాయి.

**- మంత్రి కొండా సురేఖ**





**శేరిలింగంపల్లి,మార్చి 8 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయం పక్కన నిర్మించనున్న ఇస్కాన్ సైబరాబాద్ ఆలయానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం, వేద పాఠశాల, గోశాల మరియు మెగా కమ్యూనిటీ కిచెన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ,అటవీ ఢ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగామంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇస్కాన్ ఆలయం నిర్మాణంతో భక్తులకు ఆధ్యాత్మిక సేవలతో పాటు వేద విద్య, గోశాల,అన్నదానం వంటి సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వేద పండితులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ ప్రారంభం!!

**● బాలికల ఆరోగ్యానికి భరోసా ● క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం ● 14 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా టీకా తీసుకోవాలి ● రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 8 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదివారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో 14 ఏళ్ల బాలికల కోసం హ్యూమన్ పాపిలోమా వైరస్ గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..... గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత వ్యాక్సిన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలలు, విద్యా సంస్థల్లో విద్యార్థినులకు, తల్లిదండ్రులకు దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## సాయి సన్నిధిలో లోక కళ్యాణ యాగం!!

**● వైభవంగా ముప్పై వసంతాల వేడుకలు ● భక్తిభావంతో రామగుండం పులకింత ● 108 దంపతులతో శ్రీ ఆంజనేయ స్వామి మహాయాగం ● ఈ నెల 11, 12 తేదీల్లో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ● భక్తులారా సాయి కృపకు పాత్రులు కండి ● శ్రీ షిర్డి సాయి ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్**



**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 8 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలోని శ్రీ షిర్డి సాయినాథుని విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ నెల 11, 12 తేదీల్లో 30వ వార్షిక యాగమహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడతాయి అని ఆ ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ తెలిపారు. ఆ వివరాల ప్రకారం, 11వ తేదీ బుధవారం దేవతా స్థాపనలు, 12వ తేదీ గురువారం 108 పుణ్య దంపతులచే "శ్రీ ఆంజనేయ స్వామి మహాయాగం" లోక కళ్యాణార్థం వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్నాయి అని భక్తులు, దాతల సహకారంతో నిర్మితమైన ఈ మందిరంలో జరిగే ఈ విశేష కార్యక్రమాలకు భక్తజనులందరూ కుటుంబ సమేతంగా హాజరై, యాగ మహోత్సవాలను విజయవంతం చేసి సాయిబాబా కృపకు పాత్రులు కావాలని కోరారు. నిత్యం సాయి మందిరాన్ని సందర్శించి పవిత్రులు కావాలని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. ఆధ్యాత్మిక శోభతో కన్నుల పండుగగా సాగే ఈ వేడుకలకు రామగుండం పరిసర ప్రాంత భక్తులందరూ కుటుంబ సమేతంగా తల్లి రావాలి అని విజ్ఞప్తి చేశారు.

## "అనురాగ్" లో ఘనంగా 2026 ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు









**కాప్రా,మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాప్రా,ఎల్లారెడ్డిగూడ నందు గల "అనురాగ్" సంస్థ నందు మూడు రోజుల పాటు మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇది మార్చి 8, 2026న ముగిసింది. ఈ కార్యక్రమం వలన మహిళలలో సహాయ సహకారము మరియు సాధికారత ను పెంపొందించుట అను అంశమును లక్ష్యము గా జరిగినది .

**1వ రోజు ముఖ్యాంశాలు ::-** యు.ఎస్.ఏ.నుండి ఎం. సింధూర గౌరవ అతిథిగా పాల్గొని మహిళా సాధికారతపై ప్రసంగం చేశారు.ఉపాధ్యాయురాలు ప్రసన్న వికలాంగుల పిల్లల యొక్క తల్లులతో మరియి మహిళల నెట్‌వర్కింగ్ ను గురించి "స్లైడ్ షో"ను ప్రదర్శించారు. హాజరైన వారందరికీ అతిథి ఈ సందర్భముగా చీరలు అందచేశారు. అతిథులకు గౌరవ చిహ్నముగా మొమెంటోలను అందజేశారు.

**2వ రోజు ముఖ్యాంశాలు--** సౌత్ ఇండియన్ బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సుహా థామస్ అతిథిగా హాజరయ్యారు. అనురాగ్ డైరెక్టర్ శ్రీమతి బిందును మానసిక వికలాంగుల పిల్లలకు అందిస్తున్న సేవలకుగాను శాలువాతోను మరియు మొక్కను అందించి ఈ సందర్భముగా సత్కరించారు.

**3వ రోజు ముఖ్యాంశాలు:-** ఈ రోజు విచ్చేసిన అందరికి పుష్ప గుచ్ఛములతో స్వాగతము పలికి, పరస్పరము మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు కొన్నారు . "అనురాగ్" ఈ సందర్భముగా నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌కు "అనురాగ్" మానసిక విద్యార్థుల తల్లులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ ఈ సందర్భముగా విశిష్ట సేవలందించినందులకు గాను రూతు టీచర్ ను మరియు శ్రవంతి లను శాలువ తో సత్కరించారు.చివరగా ఈ కార్యక్రమం సరదా కార్యక్రములయిన క్యారంస్ , స్కిప్పింగ్ , స్విమ్మింగ్ ల తోను మరియు ప్రత్యేక భోజనాల తోను ముగిసింది, పాల్గొన్న వారందరు ఎంతో ఉత్సాహముతో మహిళా సాధికారతను మరియు నెట్వర్కింగ్ అను విషయములను వివరంగా తెలుసుకొని మహిళా దినోత్సవమును ఘనముగా జరుపుకొన్నారు .

## మహిళా శక్తికి నీరాజనం!!

**● ప్రగతి పథంలో మహిళలు ● అమ్మకు వందనం.. మహిళా శక్తికి అభినందనం ● ఆధునిక సమాజంలో నారీమణి పాత్ర వెలకట్టలేనిది ● డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 8 (వార్తాప్రభ ప్రతినిధి)** అమ్మకు వందనం.. మహిళా శక్తికి అభినందనం అని మహిళా శక్తిని ప్రశంసించారు గోదావరిఖని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు. ఈ మేరకు ఆదివారం గోదావరిఖని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కౌన్సిలర్లు, అధ్యాపకులు కలిసి కేక్ కట్ చేసి మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ.....ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులతో సమానంగా శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, మహిళా శక్తి దేశాభివృద్ధికి మూలస్తంభమని కొనియాడారు. విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు సగౌరవంగా పాల్గొనగా, వారికి తోడుగా లెక్చరర్లు డాక్టర్ జి. సుబ్బారావు, గడ్డం శ్యామ్ కుమార్, కిరణ్, సాగర్, రాము, శ్రీనివాస్, రాధిక, శ్రవంతి, సమత, సుమలత, అరుణ, నాగమణి తదితరులు పాల్గొని మహిళా సాధికారతపై తమ గళాన్ని వినిపించారు. విద్యార్థినులకు, మహిళా సిబ్బందికి ఈ వేడుకలు ఎంతో ఉత్సాహాన్ని నింపాయని, సమాజంలో మహిళల పట్ల గౌరవం పెరగాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం సావనీర్లతో, పరస్పర అభినందనలతో ఎంతో ఆత్మీయంగా ముగిసింది.

## శిల్పారామంలో ఆకట్టుకున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





**మాదాపూర్,మార్చి 8 (వార్తాప్రభ):** మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కర్ణాటక గాత్ర కచేరి,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.డాక్టర్ పూర్ణ చంద్రిక కర్ణాటక గాత్ర కచేరిలో శ్రీ సరస్వతి,బ్రోవ భారమా,దేవా దేవా,సీతాపతే, సుమనస వందిత,నగవులు నిజమని,తిల్లాన కృతులను ఆలపించారు.వయోలిన్‌పై శ్రీ కౌండిన్య,మృదంగంపై డాక్టర్ రవీంద్ర తేజస్వి సహకరించారు.తదనంతరం నదియా నృత్య విహార్ గురువు షైక్ నదియా శిష్యబృందం వినాయక కౌత్వం, జతిస్వరం, దశావతారం, మరకత మణిమయ,శివలీలలు అంశాలతో కూచిపూడి నృత్యాలు ప్రదర్శించి మెప్పించారు.వాణి,నందన, నిహిర,షహనాజ్, హాన్విక,రియా,మహాలక్ష్మి తదితరులు నృత్యాలు అందించారు.

## మహిళల స్వయం సమృద్ధితోనే సమాజ అభివృద్ధి.

**● ఎస్సార్ నాయక్ నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ● మహాలక్ష్మి మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ● పార్టీలకు అతీతంగా మహిళా సాధికారతకు కృషి చేయాలి: బొబ్బ రంగారావు. ● ప్రముఖుల సమక్షంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అభినందనలు.**



**కుత్బుల్లాపూర్/సుభాష్ నగర్, మార్చి 8, (వార్తాప్రభ) :** మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి, స్వయం సమృద్ధిని పొందినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్‌లో మహాలక్ష్మి మహిళా సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**మహిళా సాధికారతకు పునరంకితం కావాలి** ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మహిళా స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని ఆకాంక్షించారు. పార్టీలకు అతీతంగా ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన మహాలక్ష్మి మహిళా సమైక్య సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన బొబ్బ రంగారావు సహకారాన్ని సభ్యులు కొనియాడారు.

**ముగిసిన వేడుకలు - కాలనీవాసుల ఉత్సాహం** ఈ వేడుకల్లో పట్టణ సమైక్య ప్రెసిడెంట్ పద్మ , సెక్రటరీ ఆసియా, బాలాజీ సమైక్య ప్రెసిడెంట్ సత్యవాణి తో పాటు కాలనీకి చెందిన మాజీ ప్రెసిడెంట్లు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బ ప్రసాద్, వై. రాజగోపాల్ రెడ్డి, ఆలూరి వెంకట శేషాచారి, యువ నాయకులు పి.వి. భాస్కర్ రెడ్డి, కూరపాటి ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, కొండయ్య, మహాలక్ష్మి సమైక్య ప్రెసిడెంట్ కుమారి, సెక్రటరీ ప్రవీణ, ఆర్పీ శ్రీదేవి మరియు అధిక సంఖ్యలో కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి- వజ్రేష్ యాదవ్



**జవహర్ నగర్, మార్చి 08:(వార్తా ప్రభ)** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన నివాసంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారతతోనే సమాజం బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి అనంతలక్ష్మి జిల్లా కార్యదర్శి లతారెడ్డి,బి బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముధిరాజ్, బోడుప్పల్ అధ్యక్షులు సమత యాదవ్,పీర్జాదిగూడ అధ్యక్షురాలు దుర్గ,దమ్మాయిగూడ అధ్యక్షురాలు శోభారాణి,జవహర్ నగర్ అధ్యక్షురాలు చింతా విజయ, మేడ్చల్ అధ్యక్షురాలు ప్రేమలత,కీసర మండల అధ్యక్షురాలు సుమతి, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమ కుటుంబంలోనే కాక, సమాజాభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్నారు

**-మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,మార్చి 8 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీ కాన్ఫిడెంట్ ప్రైడ్ క్లబ్ హౌస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 108 లక్ష్మీ దీపోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి హాజరై దీపప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబం,సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.అనంతరం కందుల అనురాధ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ మహిళలు మంజుల రఘునాథ్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు,వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మూడు గుళ్ల దేవస్థాన 11వ వార్షికోత్సవం

**అమ్మవారికి కే.యం. ప్రతాప్ ప్రత్యేక పూజలు**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థన.**

**భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవ వేడుకలు - భారీగా తరలివచ్చిన భక్తులు.**

**ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు.**



**కుత్బుల్లాపూర్, మార్చి 8, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ గ్రామ పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం మూడు గుళ్ల దేవస్థాన 11వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కే.యం. ప్రతాప్ మాట్లాడుతూ.. మూడు గుళ్ల అమ్మవార్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి కుటుంబానికి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తాను అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారు చేసిన ఏర్పాట్లను ఆయన అభినందించారు.

**ఆధ్యాత్మిక శోభతో పులకించిన కుత్బుల్లాపూర్** వార్షికోత్సవం కావడంతో ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భజనలు, ప్రత్యేక హారతులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కవాడి బాల్ రెడ్డి, సామల రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, కవాడి గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్ జోషి మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఉమెన్ కాదు.. మల్టీ టాస్కర్!

ఆడపిల్ల పుట్టింది అంటే చాలు భారంగా భావించే సమాజంలో ఆడపిల్ల ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఒక మల్టీ టాస్కర్ అనే విషయాన్ని ఎందుకు మరిచిపోతున్నారు. కోడి కూయక ముందే తెలవారకముందే నిద్రలేచే అమ్మ నిజంగానే మల్టీ టాస్కర్.. తల్లిగా, భార్యగా, కూతురిగా, కోడలిగా ఏకకాలంలో అన్ని బాధ్యతలు నెరవేర్చగల ఏకైక ఎక్స్పర్ట్. ఇంట్లో జీతం తీసుకోని .. రిటైర్మెంట్ అడగని గృహిణి.. కుటుంబాన్ని నడిపించే ఆర్థికవేత్త.. ఓపిక ఆమె బలం అయితే సహనం ఆమె ఆభరణం.. ప్రేమ పంచడంలో దైవానికి మించింది. అవకాశాల్ని అందిపుచ్చుకొని.. అడ్డంకులను దాటుకొని.. తమను నిరూపించుకొని ..ఈ ప్రపంచానికి వెలుగు నిచ్చే ప్రతి మహిళా కూడా ఒక మల్టీ టాస్కర్ అనే చెప్పాలి.మహిళలు కేవలం వంటింటికే పరిమితం అనే కాలం నుండి బయటకు వచ్చి నేడు అంతర్జాతీయంగా గుర్తింపు సొంతం చేసుకుంటున్నారు. ప్రాంతీయంతో సంబంధం లేకుండా.. భాషతో పట్టింపు లేకుండా.. దేశవ్యాప్తంగా కాదు అటు ప్రపంచవ్యాప్తంగా.. రాజ్యాలను ఏలుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆడపిల్ల అంటే అమాయకురాలు కాదు శక్తి అని నిరూపిస్తూ అన్నింటా తానై ఉంటూ అందరికీ అండగా నిలుస్తూ సమాజాన్ని ముందుకు నడిపించడంలో ప్రథమ పాత్ర పోషిస్తున్నారు. కుటుంబానికి అండగా.. సమాజ అభివృద్ధికై పోరాడుతూ.. మహిళా అంటే ప్రయాణించేదే కాదు అటు బైక్ ని మొదలుకొని విమానాన్ని కూడా అవలీలగా నడిపేస్తూ ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరుస్తూ.. ప్రాణం యొక్క విలువను అందరికీ నేర్పిస్తుంది. ఆడది లేనిదే సమాజమే లేదు అనేంతలా ప్రతి చోట తానే ఉంటూ ప్రతిక్షణం కంటికి రెప్పలా అటు కుటుంబాన్ని ఇటు కన్నబిడ్డలని కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్న ప్రతి మహిళకి వందనం. ఇంతటి చేసిన మహిళకంటూ ఒక రోజున కేటాయించాలని ప్రపంచ దేశాలన్నీ కలిపి మార్చి 8వ తేదీని ఎంపిక చేసుకున్నాయి. అలా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మహిళల పట్ల గౌరవం, ప్రశంస, ప్రేమ, మహిళల ఆర్థిక , రాజకీయ, సామాజిక విజయాలను జరుపుకోవడం ఈ రోజు యొక్క ప్రత్యేకత. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన ప్రతి మహిళను గౌరవిస్తూ ఆమె కష్టానికి తగిన ప్రతిఫలం అందించే రోజు.. 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్.. మరి ఈ 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ ఏంటి అనే విషయానికి వస్తే.." గివ్ టు గెయిన్".. ప్రపంచవ్యాప్తంగా విరాళం ఇవ్వడానికి పిలుపు.. ఒకరికొకరు తోడుగా నిలబడడం.. మగవారితో సమానమైన జీతం.. గౌరవం ఇవ్వడం.. డబ్బు రూపంలోనే కాకుండా మనకున్న జ్ఞానాన్ని.. వనరులను పంచుకోవడం ద్వారా మహిళలను పైకి తీసుకురావడం.. మహిళలకు చదువు , శిక్షణ , మంచి అవకాశాలు కల్పించడం , మహిళలు అభివృద్ధి చెందితే మొత్తం సమాజమే పురోగమిస్తుంది అనేది ఈ ఏడాది సందేశం.మహిళా దినోత్సవం ఎలా ప్రారంభమైంది? మహిళా దినోత్సవం వెనుక ఒక పెద్ద పోరాటమే జరిగిందనే చెప్పాలి.. ఫిబ్రవరి 28 1909న అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో న్యూయార్క్ నగరంలో తొలిసారి ఈ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. జర్మనీకి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త క్లారా జెట్కిన్ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని ఆమె ప్రతిపాదన తీసుకొచ్చారు. ఇక ఆమె ప్రతిపాదనను అంగీకరించిన తర్వాత మార్చి 19 1911న మొదటిసారి జర్మనీ, డెన్మార్క్, స్విట్జర్లాండ్ , ఆస్ట్రియా దేశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఒక మహిళలకు ఓటు హక్కు కల్పించాలని, పని ప్రదేశాలలో మెరుగైన సౌకర్యాలు కనిపించాలని.. డిమాండ్ చేస్తూ భారీ మెరుగు ర్యాలీలు కూడా నిర్వహించారు. అలా ఐక్యరాజ్యసమితి 1975లో దీనిని అధికారికంగా ప్రకటిస్తూ.. ప్రపంచమంతా మార్చి 8న జరుపుకోవాలని సూచించింది అలా అప్పటి నుంచి ఈ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## బోనాలుతో 5 వ రోజు ముగిసిన శ్రీ తిరుపతమ్మ తిరునాళ్ళ



**పెనుగంచిప్రోలు, మర్చి 8( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో గత ఐదు రోజులు నుండి చిన్న తిరునాళ్ళ ఉత్సవాలు జరుగు తున్నాయి. 5 వ రోజు కూడ శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరుణాల మహోత్సవంలో భక్తుల రద్దీ కొనసాగింది.అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్ లో బార్లు తీరిన భక్తులు.తిరునాళ్ళ ఆఖరి రోజు భక్తులు బోనాల తో తిరునాళ్ళ ముగిసిందనీ ఆలయ ఈ ఓ బి. మహేశ్వర రెడ్డి, చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు లు తెలిపారు. ఈ ఉత్సవాలు విజయవంతం చేసినందుకు భక్తులకు, పలు శాఖల ప్రభుత్వ అధికారులకు, ఆలయ సిబ్బంది కీ పేరు పేరున వారు అభినందనలు తెలిపారు...

## అమరావతి కి బస్సు లో తరలి వెళ్లిన మహిళలు



**పెనుగంచిప్రోలు, మా ర్చి 8( వార్త ప్రభ )** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అమరావతికి బస్సును ఆదివారం జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ జడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరావు , వేమూరి పాండురంగారావు ( చినబాబు ), కొండబాబు, మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆజాద్ మరియు మహిళలు పాల్గొన్నారు..

# విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

● కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, మహిళా నాయకులు ● "ఆడబిడ్డ నిధి" ఏమైంది? కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వెలంపల్లి శ్రీనివాస్! ● చంద్రబాబు మరోసారి తన నైజాన్ని చాటుకున్నారు..● మహిళలను మోసం చేయడంలో ఆయనే నంబర్ 1 ● మహిళా సాధికారతకు కేరాఫ్ అడ్రస్ జగనన్న ప్రభుత్వమే ● 50 శాతం రిజర్వేషన్లతో మహిళలకు రాజ్యాధికారం.. జగనన్న పాలనలోనే సాధ్యం! ● చేయూత, కాపు నేస్తం పథకాలతో మహిళల్లో ఆర్థిక వెలుగులు..





**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పశ్చిమ వైసిపి మహిళా అధ్యక్షురాలు పేరూరి దుర్గ భవాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరియు పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు బండి పుణ్యశీల, షేక్ రెహమాతున్నీసా, పడిగపాటి చైతన్య రెడ్డి, 50వ డివిజన్ ఇంచార్జ్ బంక విజయ, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మహిళలందరిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మహిళా సాధికారతకు స్వర్ణయుగమని కొనియాడారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, 'నవరత్నాలు' పథకాల ద్వారా ప్రతి ఇంట్లోనూ అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వాలంబన కోసం జగన్ కృషి చేశారని గుర్తు చేశారు. జగనన్న తన హయాంలో అమ్మ ఒడి ద్వారా పిల్లలను బడికి పంపే ప్రతి తల్లి ఖాతాలో ఏడాదికి రూ. 15,000 జమ చేసి, తల్లుల ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. వైయస్ఆర్ ఆసరా ఒ సున్నా వడ్డీ: పొదుపు సంఘాల మహిళల పాత అప్పులను నాలుగు విడతల్లో చెల్లించడమే కాకుండా, సున్నా వడ్డీ పథకం ద్వారా కోటి మంది మహిళలకు ఆర్థిక ఊరటనిచ్చారన్నారు. వైయస్ఆర్ చేయూత ద్వారా 45 నుండి 60 ఏళ్ల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు నాలుగేళ్లలో రూ. 75,000 ఆర్థిక సాయం అందించి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దారన్నారు. వైయస్ఆర్ కాపు నేస్తం మరియు ఈబీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణాల్లోని పేద మహిళల కోసం ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారన్నారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలను మహిళల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి, ఇంటి యజమానులను చేశారన్నారు. మహిళల రక్షణ కోసం 'దిశా' యాప్ మరియు ప్రత్యేక పోలీస్ స్టేషన్ల ద్వారా భద్రతను కట్టుదిట్టం చేశారన్నారు. పథకాలతో పాటు నామినేటెడ్ పదవుల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా కూడా మహిళలను జగన్ ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారతకు మరియు అభ్యుదయానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం (2019–2024) స్వర్ణయుగమని కొనియాడారు. ముఖ్యంగా ఆసరా, చేయూత, మరియు చేదోడు వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచారని, ప్రతి మహిళకు సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో మహిళల పేరు మీదనే సెంటు భూమి రిజిస్ట్రేషన్ చేయించిన ఘనత జగన్ దేనని పేర్కొన్నారు. 18 ఏళ్ల నుండి 50 ఏళ్ల లోపు మహిళలకు ఇస్తామన్న 'ఆడబిడ్డ నిధి' కింద ఒక్క రూపాయి కూడా ఇంతవరకు చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో మహిళలపై దారుణాలు పెరుగుతున్నాయని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్‌ను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు మరియు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ?మహిళా సాధికారత సాధించాలంటే సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, మహిళలకు న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వైసిపి ఎస్ ఈ సి మెంబర్ బండి పుణ్యశీల మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో మహిళలకు స్వర్ణయుగం నడిచిందని, వారికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని కొనియాడారు. పుట్టిన బిడ్డ నుండి పెన్షన్ వచ్చే వయసు వరకు ప్రతి దశలోనూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత జగన్ కే దక్కుతుందని వారు పేర్కొన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన తోడ్పాటును అందిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేశారని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు భద్రత కరువైందని, వయో భేదం లేకుండా ఆడబిడ్డలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని వారు విమర్శించారు. ఈ అరాచక పాలన అంతం కావాలని, 2029లో మళ్ళీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని "స్వర్ణయుగం" తిరిగి రావాలని మహిళలందరూ ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. మహిళా లోకమంతా నడుం బిగించి జగన్ ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత లభించింది. మహిళా సాధికారతే ధ్యేయంగా అడుగులు వేశారని కొనియాడారు. చేయూత, ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన, కాపు నేస్తం వంటి పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లోకే నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఏడాది పొడవునా ప్రతి నెలా ఒక పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ?మహిళ బాగుంటేనే కుటుంబం బాగుంటుందని నమ్మి, ఇంటి పట్టాలను సైతం మహిళల పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేయించిన మహనీయుడు జగన్ మోహన్ రెడ్డి గారన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు, అరాచకాలు పెరిగిపోతున్నాయని, రాష్ట్రంలో మహిళా సాధికారత కరువైందని మహిళా నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి రాష్ట్రంలో మహిళలకు రక్షణ, ఆర్థిక మరియు రాజకీయ ఎదుగుదల లభించాలంటే 2029లో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని యావత్ ఆంధ్ర రాష్ట్ర మహిళా లోకం కోరుకుంటోందని వెల్లడించారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా ముగిసిన కుంభాభిషేక మహోత్సవాలు





**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగద్గురువుల అమృత హస్తాలతో సంప్రోక్షణ చేయగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో గత మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్న కుంభాభిషేక మహోత్సవాలు నేడు (ఆదివారం) అత్యంత వైభవంగా ముగిశాయి లోక కల్యాణం కోసం, విశ్వశాంతి కోసం చేపట్టిన ఈ పవిత్ర క్రతువు భక్తుల జయజయధ్వానాల మధ్య, వేద మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా ముగింపు వేడుకలు. నేడు ఉదయం యాగశాలలో మంటప పూజలు, మూలమంత్ర హవనములతో కార్యక్రమం ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు నిర్వహించిన పూర్ణాహుతితో యాగం పరిసమాప్తమైంది. అనంతరం నిర్ణీత మేష లగ్న పుష్కర ముహూర్తాన (ఉదయం 9:34 నిమిషాలకు) శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి అమృత హస్తాలతో ప్రధాన ఆలయ శిఖర విమానగోపురమునకు కుంభాభిషేకం నిర్వహించారు. అనేక పుణ్యనదుల జలాలు, సముద్రోదకములతో నిర్వహించిన ఈ సంప్రోక్షణ తిలకించి భక్తులు పులకించిపోయారు .

**పాల్గొన్న ప్రముఖులు:**ఈ చారిత్రాత్మక ఘట్టంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. ఎం. హరి జవహర్ లాల్, మరియు దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) గారు ), కార్యనిర్వహణాధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.కె. శీనా నాయక్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వారితో పాటుగా ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు మరియు వేద పండితులు ఈ మహత్తర క్రతువులో పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**జగద్గురువుల అనుగ్రహ భాషణము:**కుంభాభిషేకం అనంతరం రాజగోపురం ప్రాంగణంలోని కళావేదికపై కంచి స్వామివారు అనుగ్రహ భాషణము చేశారు కుంభాభిషేకం యొక్క విశిష్టతను, 12 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ క్రతువు వల్ల కలిగే ఆధ్యాత్మిక శక్తిని భక్తులకు వివరించారు . ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు ముగింపు సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, కుంభాభిషేకం ద్వారా ఆలయ తేజస్సు మరింత పెరిగిందని ఆకాంక్షించారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో జిల్లాలోనే విఎంసి ప్రథమ స్థానం

## స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ డైరెక్టర్ శివప్రసాద్ ఐఎఫ్ఎస్ స్వీయ పరిశీలన

**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో జిల్లాలోనే విఎంసి ప్రథమ స్థానంలో ఉన్నందుకు స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ డైరెక్టర్ శివప్రసాద్ ఐఎఫ్ఎస్ విజయవాడ నగరపాలక సంస్థను అభినందించారు. ఆదివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె. షమ్మీ ఆధ్వర్యంలో పటమటలో తానే స్వయంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేశారు.ఈ సందర్భంగా స్వర్ణ గ్రామం స్వర్ణ అవార్డ్ డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం తీసుకొచ్చిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఎంతో ముఖ్యమైన సర్వే అని, ఇటువంటి సర్వేలు ప్రభుత్వం ప్రజల వద్దకు తీసుకువస్తే ప్రజలు సచివాలయం కార్యదర్శులకు సహకరించి వివరాలను అందజేయాలని, ఈ సర్వేలు కేవలం ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసమే జరుగుతుందని, అందువలన ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి ఈ సర్వేలను దిగ్విజయం చేయవలసిందిగా విన్నవించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





విజయవాడ, ముత్యాలంపాడు అల్లూరి సీతారామరాజు కళ్యాణమండపంలో మార్కాపురం ద్వారకా హోటల్ అధినేత పాముల సూర్యనారాయణ యాదవ్ కుమారుడు చిరంజీవి కిరణ్, ప్రత్యూష ల వివాహ వేడుకకి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూకసాని బాలాజీ యాదవ్ తో కలిసి పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**వార్తా ప్రభ, విజయవాడ**

## మహిళా హక్కులు, భద్రతే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పునాదిరాళ్లు !



**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రపంచ వ్యాప్తముగా జరిగిన అనేక పోరాటాలు ఫలితముగా అమలులోకి వచ్చినవే అనేక మహిళా హక్కులు, భద్రతా చట్టాలు అని వాటి స్ఫూర్తితోనే 115 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తముగా ఒకే తేదీన మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షకార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గంబ లు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భముగాఆదివారం ఉదయం వన్ టౌన్ లోని లెనిన్ భవన్ వద్ద మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓర్సు భారతి టూ టౌన్ లోని దాసరి భవన్ వద్ద నగర కార్యదర్శి పంచదార్ల దుర్గంబ మహిళా సమాఖ్య పతాకఆవిష్కరణలు చేసారు. ఈ సందర్భముగా భారతి, దుర్గంబాలు మాట్లాడుతూ ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, సంస్కృతుల్లో భాగమైనదని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భముగా ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం మహిళాలకు సంబంధించి ఒక్కో నినాదంతో మహిళాలలో అవగాహనా మరియు విస్తృత ప్రచారం నిర్వహిస్తుందని గత 2025 సంవత్సరం మహిళలు, బాలికలకు హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశాన్ని ప్రధాన ఎజెండా తీసుకోని అనేక కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తముగా అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. 2026 సంవత్సరానికి గాను 'గివ్ టు గెయిన్' అనే నినాదాన్ని తీసుకోవడం జరిగిందని. ఈ నినాద అనుసారం మనం ఇచ్చినప్పుడు, మనం పొందుతాము. కలిసి, సమృద్ధిగా ఇవ్వడం ద్వారా లింగ సమానత్వాన్ని పెంపొందించడంలో సహాయం చేద్దాం. గివ్ టు గెయిన్ అన్యోన్యత మరియు మద్దతు యొక్క శక్తిని నొక్కి చెబుతుంది. ప్రజలు, సంస్థలు మరియు సంఘాలు ఉదారంగా ఇచ్చినప్పుడు, మహిళలకు అవకాశాలు మరియు మద్దతు పెరుగుతుంది. ఇవ్వడం అనేది తీసివేత కాదు, అది ఉద్దేశపూర్వక గుణకారం. మహిళలు అభివృద్ధి చెందినప్పుడు, మనమందరం ఎదుగుతాము. విరాళాలు, జ్ఞానం, వనరులు, మౌలిక సదుపాయాలు, దృశ్యమానత, న్యాయవాదం, విద్య, శిక్షణ, మార్గదర్శకత్వం లేదా సమయం ద్వారా అయినా, మహిళల పురోగతికి తోడ్పడటం మరింత మద్దతు ఇచ్చే మరియు పరస్పరం అనుసంధానించబడిన ప్రపంచాన్ని సృష్టించడంలో సహాయపడుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో డి.సీతారావమ్మ ,డి.రమణమ్మ, నిలాపు భాగ్యలక్ష్మి డి.పుష్ప, మూలి ఇందిర,అండిమాని నాగమణి,ఆర్.ఉమ, ఎస్.కె నాగర్ బీ, ఆర్. అనసూయ, సిహెచ్.అనిత, మణి కుమారి,షైనీ,వేలాంగణి రాణి, మూలి ఝాన్సీ,గుణసుందరి, మూలి అనురాధ, సుజాత, అచ్చియమ్మ ఎఐఎస్ఎఫ్ బాలికల విభాగం నాయకులు షణ్ముఖప్రియ , ప్రమోద, శ్రావణి , శ్రీలక్ష్మి, వేద తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 08 (వార్తా ప్రభ ప్రతినిధి):**కేతనకొండ గ్రేస్ మినిస్ట్రిస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని, ఇది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను వేడుక చేసుకుంటూ, సమానత్వం గుర్తు చేసుకొనే ముఖ్యమైన రోజు అని, మహిళలు ప్రతి రంగంలోనూ సైన్స్, టెక్నాలజీ, అంతరిక్షం, విద్య, క్రీడలు, రాజకీయం లో దూసుకుపోతున్నారని, వారిని గుర్తించి గౌరవించాలని అన్నారు. సెక్రటరీ సుమలత మాట్లాడుతూ, మహిళలు కుటుంబంలో, సమాజంలో, దేశ నిర్మాణంలో చేస్తున్న సేవలను కొనియాడారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, విద్యావంతులుగా, వ్యాపారవేత్తలుగా, ఎదగాలని అన్నారు . ఈ సందర్భంగా స్త్రీలందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సలోమి, ఝాన్సీ, ప్రశాంతి, సురేఖ, సింధుజ, శ్రావణి, సామ్రాజ్యం, లీలావతి, నయోమి, రాజేశ్వరి, మరియమ్మ, నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి

**-డాక్టర్ డి. పద్మజ, ప్రసూతి, స్త్రీల వ్యాధుల వైద్య నిపుణులు.**



**గుంటూరు టౌన్ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళల ఆరోగ్యం సమాజంపై ఎంతో ప్రభావం చూపుతుందని, కుటుంబములోని సభ్యులందరి ఆరోగ్యంపై శ్రద్ధ చూపే స్త్రీ, తన ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ పెట్టడం లేదని ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ డి .పద్మజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 8న సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో నిర్వహించిన "స్త్రీల వ్యాధులపై శాస్త్రియ అవగాహన సభ - ఉచిత వైద్య సలహా శిబిరం"లో డాక్టర్ డి .పద్మజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .సమావేశానికి సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి .సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ డి .పద్మజ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు ఎంత పెరిగినా.. నేటికీ మహిళల్లో రక్తహీనత (అనీమియా) మాత్రం నిరోధించలేకపోతున్నామన్నారు .నేడు మహిళల్లో కారణాలు ఏవైనా వంధత్వం (ఇన్ ఫెర్టిలిటీ) పెరిగిపోయిందన్నారు .గతంలో పోల్చితే ప్రస్తుతం చాలామంది మహిళల్లో థైరాయిడ్, ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, ఆస్టియోపోరోసిస్, ఎస్ .ఎల్ .ఈ ,రుమటాయిడ్ ఆర్థరైటిస్, వంటి దీర్ఘకాల వ్యాధులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .అంతేగాక ప్రమాదకర బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ , అండాశయ, ఒవేరియన్ క్యాన్సర్లబాధితులు పెరిగిపోతున్నారన్నారు. ఈ ఆరోగ్య సమస్యలు ,వ్యాధులు, క్యాన్సర్ పై ప్రతి మహిళ కనీస శాస్త్రి అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే ఆయా ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తొలిదశలోనే గుర్తించే అవకాశం ఉందన్నారు. వైద్యుని సంప్రదించడం ద్వారా ప్రాణాపాయ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఫలితంగా ఆర్థిక ఆరోగ్య నష్టాలను చాలావరకు అరికట్టవచ్చును అన్నారు. నేటి మహిళల్లో చాలామందిలో పోషకాహార లోపం గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చాలామంది మహిళలలో సూర్యరశ్మి తగలకపోవడం వల్ల విటమిన్- డి లోపాలు ఎక్కువగా గుర్తిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆహారంలో విటమిన్ -బి12 సరైన మోతాదులో లేకపోవడం వల్ల మతిమరుపు, కాళ్లు ,చేతులు తిమ్మిర్లు వంటి లక్షణాలతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంకా మహిళల్లో రుతుసంబంధ సమస్యలు, పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ వంటి ఈ ఆరోగ్యసమస్యలన్నీ మహిళలు ఆరోగ్య పరిరక్షణ పై శ్రద్ధ చూపితే పూర్తిగా నిరోధించవచ్చునన్నారు. ఎస్. హెచ్. ఓ .మేనేజర్ పి నిర్మల రాణి మాట్లాడుతూ మహిళల్లో ఆరోగ్య పరిరక్షణపై శాస్త్రియ అవగాహనే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన ఈ ఆరోగ్య సభ, ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు సమయం వెచ్చించి ఇలాంటి కార్యక్రమాలకి రావడం ద్వారా ఆరోగ్య విషయాలలో ప్రయోజనం పొందవచ్చునన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ టి .సేవ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగానే తమ వంతు కర్తవ్యం గా మార్చి నెల మొత్తం అంటే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు అత్యంత రాయితీతో మహిళలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ టి . సేవకుమార్ విజ్ఞప్తి చేశారు .సభలో పాల్గొన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి చావా శివాజీ మాట్లాడుతూ తమ సంస్థలు ప్రతినెల రెండవ ఆదివారం స్పెషలిస్టులతో ఉచిత వైద్య సలహా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సభానంతరం డాక్టర్ డి. పద్మజ వైద్య శిబిరానికి వచ్చిన మహిళలను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్ హెచ్ ఓ లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది అందరికి డాక్టర్ డి. పద్మజ చేతుల మీదుగా చిరుకానుకలు అందించారు . కార్యక్రమంలో డెర్మటాలజిస్ట్ డాక్టర్ డి. అమర్ ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, మార్చి 08(వార్తా ప్రభ ప్రతినిధి):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపో లో మహిళామణు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు హాజరయ్యారు. రాజు మాట్లాడుతూ మహిళా కండక్టర్ లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా స్త్రీ శక్తి పథకం లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న, ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నందుకు మహిళలుగా కుటుంబ బాధ్యలను ఒక చేత్తో ఉద్యోగ బాధ్యత లను ఒక చేత్తో నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు రాష్ట్ర కమిటీ తరుపున హృదయ పూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ పసుపులేటి శ్రీనివాసరావు కోశాధికారి ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ రావు, డ్రైవర్ అసోసియేషన్ సెక్రటరీ రావు, అంకమరావు శేషగిరి, గ్యారేజ్ అధ్యక్షులు శంకర్ గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

**- గద్దె రామ్మోహన్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు**





**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్వైకల్ కాన్సర్ ద్వారా చాలా మంది మహిళలు అనారోగ్య పాలవుతున్నారు. మహిళలందరూ ఆరోగ్యంగా ఉండాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె.షమ్మీ ఆధ్వర్యంలో నెల్లూరి కళ్యాణ మండపం, పటమట వద్ద జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు హ్యాపీ సండే లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మహిళలందరూ అని రంగాల్లో ముందున్నారని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత సర్వాకల్ కాన్సర్ టీకాలు అందరూ తీసుకుని భయంకరమైన క్యాన్సర్ వ్యాధి రాకుండా నివారించుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు గారు స్వయం సహాయక బృందాల కోసం రుణసదుపాయం కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని అలా మహిళల పురోగతికి తోడ్పాడుతున్నారని అన్నారు.స్వయం సహాయక బృందాలు అక్కడ ఏర్పాటు చేసిన వారి వ్యాపార స్టాల్స్ ను సందర్శించి వారికి స్ఫూర్తి కలిగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్వయం సహాయక బృందాలకు లింకేజ్ లోన్ల ద్వారా ఇచ్చిన మొత్తాన్ని చెక్కు రూపంలో వారికి అందజేశారు. ప్రతిభావంతులైన స్వయం సహాయక బృంద వ్యాపారస్తులకు, విజయవాడ నగర పాలక సంస్థ మహిళా ఉద్యోగులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొమ్మినేని వెంకటప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిడిఓ ఉమామహేశ్వరి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రజియా షబీన, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలపై భగ్గుమన్న ప్రజానీకం !

- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి !...
- .జి.కోటేశ్వరరావు డిమాండ్



**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో వంట గ్యాస్ ధరలు భారీగా పెరగటంపై సామాన్య ప్రజలు భగ్గుమన్నారు. గృహ అవసరాల సిలెండర్ పై రూ.60 , వాణిజ్య సిలెండరుపై 115 పెంచేందుకు తీసుకున్న కేంద్ర చమురు సంస్థలకు ప్రభుత్వ అనుమతి ఇవ్వడంపై సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తూ సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక దాసరి భవన్ వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పశ్చిమ ఆసియాలో ఘర్షణల నేపథ్యంలో ఇంధన లభ్యతపై ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతున్న సందర్భములో కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి హర్దీప్ సింగ్ పురి స్పందిస్తూ ప్రజా అవసరాలకు ఇందనకొరత లేదు, హార్మోజ్ జలమార్గం మూతపడినప్పటికీ ఇతర మార్గాలలో మనకి ఇంధన లభ్యత విషయంలో డోకాలేదు అని చెప్పి ఇప్పుడు అందుకు భిన్నముగా చమురు సంస్థలకు లాభాలు చేకూర్చే విధముగా గ్యాస్ దరలను భారీగా పెంచడాన్ని ఏవిధంగా అర్ధం చేసుకోవాలని ప్రశించారు . కేంద్రం లోని బిజెపి నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజా అవసరాల కంటే ప్రవేటు చమురు సంస్థల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేసారు. మరో పక్క ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ విచ్చలవిడిగా దాడులు చేస్తూ అనేక మంది చిన్నారులను, సామాన్య మహిళా పౌరులను పొట్టనపెట్టుకుంటుంటే స్వయం ప్రకటిత విశ్వ గురువు మోడీ ఎందుకు మౌనంగా వ్యవహరిస్తున్నారని, మరో పక్క ట్రాంప్ దేశ సార్వభౌమత్వాన్ని కాలరాసే విధముగా మన దేశం వాణిజ్యం ఎవరితో చేయాలో ఎవరితో చెయ్యకూడదో నిర్దేశిస్తూ పెత్తనం చెలాయించడం పై నోరుపెదపలేని అసమర్ధ స్థాయిలో మన ప్రధాని ఉండటం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా మోడీ నోరువిప్పి పశ్చిమాసియాలో యుద్ధం ఆపేందుకు తగిన చొరవ చూపటం ద్వారా శాంతి నెలకొల్పడమే కాకుండా అస్తవ్యస్తం కానున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కాపాడాలని విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలతో పేద ,మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోతుంటే మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా పెంచిన గ్యాస్ ధరలు ప్రజాలను మరింత కృంగదోసే పరిస్థితి నుండి కాపాడేందుకు తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గంబ, కొట్టు రమణారావు, అప్పూరుబోతు రాము నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, ఓర్సు భారతి, దుగ్గిరాల సీతారావమ్మ, ఏఐటీయూసీ నగర నాయకులు కె.ఆర్.అంజనేయులు, చీర్ల రామస్వామి, బెవర శ్రీను, గూడేల జనార్దన్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, మహిళా సమాఖ్య నాయకులు నీలపు భాగ్యలక్ష్మి, మూలి ఇందిరా, ఆర్.అనసూయ, దుర్గాసి రావణమ్మ, డి.పుష్ప. ఆర్.ఉమా, సిహెచ్.అనిత, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయి కుమార్, సిపిఐ నగర నాయకులు మూలి శివనారాయన్న, కొండపల్లి క్రిష్ణ, ప్రత్తిపాటి రాజు, కాళ్ళ చిన్నప్ప, కంచర్ల నాగేశ్వరరావు, ఆర్.మైఖేల్, కరోతి వెంకటేశ్వరరావు, మోకా దుర్గారావు, రాయన గుర్నాధం, మురుగేషన్ రాము, ఎస్.కె.బాషా తదితర నాయకులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే సమగ్ర ప్రగతికి పునాది..

**- దేశాన్ని ఆర్థికంగా బలంగా నిలపడంలో మహిళామణులే కీలకం - ప్రతి మహిళనూ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకే రైజ్ ఏర్పాటు - వినూత్న కార్యాచరణకు నీతి ఆయోగ్ నుంచి సైతం ప్రశంసలు - ఏఐ, గ్రీన్ ఎనర్జీ, లాంగ్వేజ్ స్కిల్స్ వంటి అంశాలపైనా ప్రతి వారం వర్క్‌షాప్‌లు - అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 08(వార్తా ప్రభ ప్రతినిధి):** రైజ్.. గ్రామీణ మహిళలకు ఒక వరం..దాగిఉన్న ప్రతిభకు అరుదైన వరం..కలవనున్న సాంకేతిక సంకల్పం..మహిళలు పారిశ్రామికవేత్తలయ్యే అవకాశం..ఈ అక్షరమాలలు.. మగువులను స్వావలంబన దిశగా నడిపించే నినాదాలు.. స్వయంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలం నుంచి జాలువారిన ప్రేరణాత్మక భావాల సందేశాలకు ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రైజ్ కార్యాలయం ప్రాంతం వేదికగా నిలిచింది. ఆదివారమిక్కడ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలతో వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని వర్చువల్‌గా వీక్షించారు.వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించినప్పుడే సమాజం, దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని.. జిల్లా, రాష్ట్రం, దేశాన్ని ఆర్థికంగా బలంగా నిలబెట్టడంలో మహిళామణుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. గ్రామీణ మహిళల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'రైజ్' కేంద్రాన్ని ఏర్పాటు చేశామని.. ఈ కేంద్రం ద్వారా మహిళలకు సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నైపుణ్యాలు అందిస్తూ స్వావలంబన దిశగా ముందుకు నడిపిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే దాదాపు అయిదు వేల మందికి ఈ కేంద్రం ద్వారా చేరువయ్యామన్నారు. రైజ్ ద్వారా చేపడుతున్న వినూత్న కార్యక్రమాలకు నీతి ఆయోగ్ నుంచి కూడా ప్రశంసలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, ఆ అవకాశం మహిళలకు కల్పించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో తలసరి ఆదాయాన్ని రూ.65 లక్షలకు పెంచే దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ లక్ష్యాల సాధనలో భాగంగా మహిళలకు ఆధునిక నైపుణ్యాలను అందించేందుకు ఏఐ, గ్రీన్ ఎనర్జీ, లాంగ్వేజ్ స్కిల్స్ వంటి అంశాలపై ప్రతి శనివారం ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ముఖ్యమంత్రి ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించాలని చెబుతుంటారని.. ఈ మాటలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు చేయూతనిచ్చేందుకు రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**వికసిత్ నారీ శక్తితో వికసిత్ భారత్: 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్** భారత నారీశక్తికి అంతర్జాతీయ మహిళా



దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పించిన వికసిత్ భారత్ నిర్మాణంలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. మహిళల స్వయం సమృద్ధి ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్‌ను వికసిత్ భారత్‌లో కీలక భాగస్వామ్యంగా నిలపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని అన్నారు. దేశ సేవలో మహిళలకు అత్యున్నత స్థాయిలో అవకాశాలు లభిస్తున్నాయని, ప్రస్తుతం దేశ ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ అత్యధిక సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు సృష్టించారని తెలిపారు. అలాగే దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము సమర్థవంతంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా ఎన్నో పాత్రల్లో గౌరవించే భారత సంస్కృతిలో నారీశక్తికి ప్రత్యేక స్థానం ఉందని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలపడేలా దేశవ్యాప్తంగా 3 కోట్ల లక్‌పతి దీదీలను తయారు చేయాలనే లక్ష్యంతో కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే దాదాపు 18 లక్షల మంది లక్‌పతి దీదీలు ఉన్నారని, రాబోయే రెండు సంవత్సరాల్లో మరో 30 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. షీ మార్ట్స్ కార్యక్రం ద్వారా దేశ వ్యాప్తంగా 50 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యం ఉందన్నారు.

**ఓ మహిళ చేయూతతోనే ఈ స్థాయికి చేరుకున్నా: జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ** తన చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించారని.. ఆ సమయంలో ఓ మహిళామూర్తి ఇచ్చిన చేయూతతోనే నేడు ఈ స్థాయికి చేరుకున్నానని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. మహిళామణులు కష్టాలు ఎన్ని ఎదురైనా అధిగమించి ముందడుగు వేయాలని.. ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక యూనిట్లు స్థాపించి తన కాళ్లపై తాను నిలబడటంతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. ఇందుకు రైజ్ కేంద్రం తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు.లిమహిళా దినోత్స వేడుకల సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గద్దె అనూరాధ, ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కె.కల్పన, విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్ తదితరులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మహిళా సాధికారతకు ముందడుగు వేసేలా ప్రోత్సహించారు.

## మహిళామణులకు సత్కారం



**ఇబ్రహీంపట్నం, మార్చి 08(వార్తా ప్రభ ప్రతినిధి):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా అత్యుత్తమ మహిళా పారిశ్రామికవేత్తలతో పాటు క్షేత్రస్థాయిలో మహిళా సంక్షేమం, అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న స్వయం సహాయక సంఘాల సమాఖ్యల సారథులను కలెక్టర్ లక్ష్మీశ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జేసీ ఇలక్కియ తదితరులు ఘనంగా సత్కరించారు. 16 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్‌ను కూడా సత్కరించారు. ఇప్పటికే వివిధ పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసి విజయవంతంగా ముందుకెళ్తున్న మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మరింత మహిళలు ముందుకొచ్చి ఆర్థిక సాధికారత దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

**ఆర్థిక చేయూత:**డీఆర్‌డీఏ ద్వారా వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద 4,646 మంది స్వయం సహాయక సంఘ మహిళా పారిశ్రామికవేత్తలకు రూ. 83.78 కోట్లు; 6,146 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ. 829.55 కోట్లు; స్త్రీనిధి-క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ కింద 18,550 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 138.41 కోట్ల ఆర్థికసహకార చెక్కులను పంపిణీ చేశారు. ఆంధ్రకేసరి ఫార్మర్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (విసన్నపేట)కు ట్రాక్టర్ ను అందించే కార్యక్రమం కూడా జరిగింది.

**ప్రోత్సాహానికి ప్రతీకగా స్టాళ్లు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ప్రాంగణంలో వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లు మహిళలను ప్రోత్సహించేందుకు వేదికలుగా నిలిచాయి. ప్రకృతి వ్యవసాయం (జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్), డ్రగ్స్‌పై దండయాత్ర-మహిళల రక్షణ మన బాధ్యత, మాతా శిశు సంరక్షణ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, సమగ్రశిక్ష, మెప్మా, డీఆర్‌డీఏ-స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్), ఐసీడీఎస్, సింటిల్లా-ట్రాన్స్‌ఫర్మేషన్ యువర్ లైఫ్ విత్ క్రియేటివ్ ఏఐ, ఎ.కొండూరు మండలం-ఫుడ్ బాస్కెట్ తదితర స్టాళ్లు మహిళల సమగ్రాభివృద్ధిపై జాగృతం చేశాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.వేడుకల్లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, సింటిల్లా ఏఐ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీపీవో పి.లావణ్యకుమారి, సాహితీవేత్త గోళ్ల నారాయణరావు, రైజ్ మేనేజర్ తేజస్విని, డీఆర్‌డీఏ, ఐసీడీఎస్, మెప్మా, యూసీడీ తదితర శాఖల అధికారులతో పాటు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలకు చర్యలు**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూడు నియోజకవర్గాలలో కూడా ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించగా సర్కిల్ 1 పరిధిలో గల పున్నమి ఘాట్లో, సర్కిల్ టు పరిధిలో రాజీవ్ నగర్ లో, సర్కిల్ 3 పరిధిలో పటమట లో ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు.నగర పరిధిలో గల మూడు సర్కిల్లో లోను ఉత్తమ ప్రతిభావంతులైన స్వయం సహాయక బృందాల వ్యాపారవేత్తలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించటమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం లైవ్ లో వారికి వినిపించి, ముఖ్యమంత్రి స్ఫూర్తి దాయకమైన ప్రసంగం ద్వారా వారికి స్ఫూర్తినిచ్చామని అన్నారు.మార్చి 8, 2026 తో మొదలుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వారోత్సవాలుగా జరుపుకుంటున్నామని, అందులో భాగంగా మహిళలకు ప్రత్యేకమైన నైపుణ్య శిక్షణలు, మహిళల నేతృత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు, సఫాయి మిత్రా సురక్ష సిబిర్లో భాగంగా మహిళల ఆరోగ్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## అస్తమయం లేని అనుబంధం...

భార్య లేదని స్వయంగా లిఖించుకున్న మరణ శాసనం....



**మచిలీపట్నం మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బైరాగి పాలెం కు చెందిన యార్లగడ్డ గంగాభవాని(38), సుబ్రమణ్యం (45) దంపతుల దాంపత్యం జీవితం హాయిగా సాగిపోతుంది. వీరికి వివాహం జరిగి 21 సంవత్సరాలు. ఈ దంపతులకు ఒక కుమారుడు ఒక కుమార్తె సంతానం కలరు. (కుమార్తెకు వివాహం జరిగింది. కుమారుడు అవివాహితుడు.) యుక్త వయసు లోనే వివాహం చేయడంతో ఒకరిపై ఒకరికి ప్రేమ అనుబంధం ఎక్కువగా ఉన్నాయి. భార్యాభర్తలు ఇరువురు ఒకరికి ఒకరు అంటే ప్రేమ,ప్రాణం. ప్రతిరోజు బయటకు వెళ్లడం భర్త వంతు అయితే ఇంటికి వచ్చిన భర్తకు కావాల్సింది రుచికరంగా వండి పెట్టడం భార్య బాధ్యత వహించేది. వీరి అన్యోన్య దాంపత్యం చూసి నేటి దంపతులకు అసూయగా ఉండేది అనటంలో సందేహమే లేదు. ఇంతటి ప్రేమ అనురాగాలు చూసి దేవుడు సైతం సహించలేకపోయాడు. దంపతుల అన్యోన్య దాంపత్యానికి ఎవరి దిష్టి తగిలిందో ఏమో తెలియదు గానీ భార్య గంగాభవాని ఇటీవల అనారోగ్యం పాలయ్యింది. లివర్ వ్యాధితో ఉన్న భార్య బాధను చూసి భర్త తట్టుకోలేక మద్యానికి బానిస అయ్యాడు. ప్రతిరోజు భార్య బాధను చూడలేక తన గుండె చలించి పోయేది. భార్య గంగాభవాని ఆరోగ్యం రోజురోజుకు క్షీణించడంతో భర్త సుబ్రహ్మణ్యం తట్టుకోలేకపోయాడు. భార్యాభర్తల అన్యోన్య దాంపత్యానికి భగవంతుడు చమర గీతం పాడాడు. దేవుడు గంగాభవాని ఆయుష్షు పుస్తకంలో ఒక పేజీలో మరణ శాసనాన్ని అనారోగ్యంతో రాశాడు. అనారోగ్య కారణంతో భార్య శుక్రవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది. తన భార్య మృతిని తట్టుకోలేక దేవుడు గంగాభవాని ఆయుష్షు పుస్తకంలో రాసిన పేజీలోనే భర్త సుబ్రహ్మణ్యం మరణ శాసనం ను స్వయంగా లిఖించుకున్నాడు. దీనితో భార్య లేని జీవితం వ్యర్థమని మనస్థాపం చెంది శుక్రవారం రాత్రి పోతేపల్లి రైలు పట్టాల పై పడుకొని తన భార్య జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ చనిపోవడానికి నిర్ణయించుకున్నాడు. ఇంతలో ట్రైన్ అతనిపై నుంచి దూసుకు వెళ్ళింది. శరీరం నుండి తలభాగం వేరు గా పడింది. దీనితో అతను స్వయంగా రాసుకున్న మరణ శాసనంతో తనువు చాలించాడు. తను ఆత్మహత్య చేసుకునే సమయంలో తలుచుకున్న చివరి జ్ఞాపకం భార్య ,చివరి ఊహ భార్య. ఈ లోకంలో మరణించిన దంపతులు ఇంకో లోకంలో హాయిగా సేద తీరుతున్నారు. మచిలీపట్నం బైరాగిపాలెంలో జరిగిన నిజమైన యదార్థ గాథ. ఈ దంపతులది అస్తమయం లేని అనుబంధం.

## కార్యకర్తలకు కొండంత అండ!!

- ఆపదలో ఉన్న పేదలకు హరీష్ రెడ్డి భరోసా
- మానవత్వం చాటుకున్న వీహెచ్ఆర్
- కెసిఆర్ పాలనే లక్ష్యం
- ప్రజల సేవకే జీవితం అంకితం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 8 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, పేద ప్రజలకు అండగా నిలుస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన పార్టీ కార్యకర్త మడే హరీష్ గౌడ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రేణిగుంట్ల రాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆరు వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకుంటానని హామీ ఇచ్చారు. రైతు పక్షపాతి అయిన కెసిఆర్ ని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేస్తామని, కెసిఆర్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్, మడ్డి చిరంజీవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత నవరాత్రులు నిర్వహించుకోవాలి

*బాపట్ల జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ*




**చెరుకుపల్లి మండలం మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వసంత నవరాత్రులు నిర్వహించుకోవాలని పొన్నపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. కాజీపాలెం రామాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని అన్నారు. ఉగాది 19వ తేదీ నుండి శ్రీరామనవమి 27వ తేదీ వరకు వసంత నవరాత్రులు ప్రతి దేవాలయాలలో రామాలయాలలో భజన సంకీర్తనలు సత్సంగాలు సాంస్కృతి కార్యక్రమాలు శోభాయాత్రలు వసంత నవరాత్రులుగా నిర్వహించుకోవాలన్నారు. ఖాజీపాలెం రామాలయం లో ఉగాది రోజు పంచాంగ శ్రవణ కార్యక్రమం ఎస్టి కాలనీ నుండి కాజీ పాలెం పురవీధులలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకరాజు సుబ్బరాజు, మంతెన కృష్ణరాజు, నరసింహమూర్తి రాజు, మన్యం అరుణ, శివయ్య, మోపిదేవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

# భారతీయ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు-ఎన్నారై రషీత బేగం షేక్.



**మచిలీపట్నం :మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం , మార్చి 8 భారతదేశంలో మహిళలకు చాలా సంప్రదాయాలు,నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. చాలా కుటుంబాల్లో మహిళలు ఒంటరిగా బయటికి వెళ్లకూడదని చెబుతారు. నాన్న, అన్న, భర్త, లేదా కుటుంబంలో ఎవరో ఒకరు తోడుగా ఉండాలని అంటారు. భద్రత అనే పేరుతో ఎన్నో నియమాలు ఉంటాయి.కానీ జీవితం ఒక్కసారి కష్టాల్లో పడితే అదే మహిళ తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఎంత పెద్ద ధైర్యం చూపుతుందో చాలా మందికి తెలియదు.చదువు లేకపోయినా, డబ్బు లేకపోయినా, కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకుని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గల్ఫ్ దేశాలకు వెళ్లి పని చేస్తుంది.అక్కడ ఆమె జీవితం ఎలా ఉంటుందో చాలా మందికి తెలియదు.ఉదయం 5 గంటల నుంచి రాత్రి 2 గంటల వరకు పని. సరైన నిద్ర ఉండదు. తన భాష మాట్లాడే వాళ్లు ఉండరు.కుటుంబం దగ్గర ఉండదు.పిల్లలు, తల్లిదండ్రులు, స్నేహితులు ఎవ్వరూ దగ్గర ఉండరు.కొత్త ఇల్లు... కొత్త మనుషులు... కొత్త అలవాట్లు...మళ్ళీ జన్మ తీసుకున్నట్టుగా అనిపించే జీవితం.చాలా చోట్ల స్వేచ్ఛగా మాట్లాడటానికి కూడా అవకాశం ఉండదు.కొన్ని చోట్ల వారు మిగిల్చిన తిండి తినాలి, వారు ఇచ్చిన బట్టలు వేసుకోవాలి.ఒంటరితనం... కన్నీళ్లు... భయం...అవి చాలా మహిళల దైనందిన జీవితం.ఈ బాధలన్నింటిని భరిస్తూ కూడా వారు సంపాదించిన డబ్బు తమ కోసం కాదు.పిల్లల కోసం...తల్లిదండ్రుల కోసం...భర్త కోసం...కుటుంబం కోసం.. .బంధువుల కోసం పంపిస్తారు.సంవత్సరాలు గడిచిన తరువాత తిరిగి ఇంటికి రావాలని అనుకుంటే...కొన్ని సార్లు వినే మాటలు మరింత బాధిస్తాయి."నిన్ను ఎవరు పంపమన్నారు?""నీ కోసం ఎందుకు డబ్బు పెట్టుకోలేదు?""మాకు పంపిన డబ్బు సరిపోలేదు"అని అంటారు.అప్పుడు ఆ మహిళ జీవితమే మళ్ళీ మొదటికి వచ్చేసినట్లు అనిపిస్తుంది.తనకోసం ఏమీ మిగలదు.కొన్ని సందర్భాల్లో పిల్లలు కూడా దూరమవుతారు .బంధువులు పట్టించుకోరు.ఇలా జీవితం మొత్తం త్యాగం చేసిన మహిళ చివరికితన బతుకుకి అర్థం ఏమిటి? అని ప్రశ్నించుకునే పరిస్థితి వస్తుంది. ఈలాంటి మహిళల కోసం సమాజం ఏమి చేసింది?ప్రభుత్వాలు ఎంతవరకు గుర్తించాయి? ఎన్నో త్యాగాలు చేసిన ఈ మహిళలు నిజంగా అదృశ్య వీరాంగనలు.మహిళా దినోత్సవం రోజున మనం ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి మహిళ అంటే బలహీనత కాదు.మహిళ అంటే త్యాగం, సహనం, ధైర్యం, బాధ్యత.ప్రపంచంలో ఎక్కడ ఉన్నా గల్ఫ్ దేశాలలో కష్టపడుతున్న ప్రతి మహిళకు నా వందనం. మీ కష్టం కుటుంబాలను నిలబెట్టింది. మీ త్యాగం ఎన్నో జీవితాలను కాపాడింది. హ్యాపీ ఉమెన్స్ డే ఆల్ బ్రేవ్ ఉమెన్స్ అని ఎన్నారైరషీదా బేగం షేక్( కువైట్ మినిస్ట్రీ ఆఫ్ ఇంటీరియర్ ఎంప్లాయ్ ఫౌండర్ అండ్ సీఈవో) అభినందనలు తెలిపారు.

# 131 డివిజన్ రాజకీయాల్లో పెను సంచలనం

## కాంగ్రెస్‌లో చేరిన 450 మంది నేతలు, యువకులు!

- కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు.
- మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ ఆధ్వర్యంలో తరలివచ్చిన వివిధ కాలనీల ప్రజలు.
- ప్రజాపాలన పథకాలకు ఆకర్షితులై నిర్ణయం.. నియోజకవర్గంలో మారుతున్న సమీకరణలు.





**కుత్బుల్లాపూర్, మార్చి 8, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 131 డివిజన్ రాజకీయ చరిత్రలో ఆదివారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. చెరుకుపల్లి కాలనీ--1లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పలు కాలనీలకు చెందిన సుమారు 450 మంది నాయకులు, యువకులు, మహిళలు ఏకకాలంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో, 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ మరియు గిరి యువ నాయకుల ఆధ్వర్యంలో ఈ భారీ చేరికలు జరిగాయి.

**నిర్లక్ష్యం వీడి.. నికార్సైన పాలన వైపు!**ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మరియు ఇతర నేతలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను కేవలం ప్రచారానికే పరిమితం చేసి ప్రజలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా:రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళుఆసరా పెన్షన్లు, 500 సబ్సిడీ గ్యాస్ వంటి పథకాలు ప్రతి గడపకూ చేరేలా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తాయని భరోసా ఇచ్చారు.

**కాంగ్రెస్‌కు అదనపు బలం**ఈ భారీ చేరికలతో 131 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించింది. మన్నె రాజు, లక్ష్మారెడ్డి వంటి సీనియర్ నేతల చేరికల తర్వాత, ఇప్పుడు క్షేత్రస్థాయిలో 450 మంది కార్యకర్తలు తోడవ్వడం ప్రత్యర్థి పార్టీలకు గట్టి షాక్ ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అపెక్స్ కమిటీ మెంబర్ రషీద్, లక్ష్మారెడ్డి (మాజీ వైస్ చైర్మన్), మన్నె రాజు (మాజీ ఫిషరీస్ చైర్మన్), ముత్తే శ్రీనివాస్, రమేష్, సూరిబాబు, ఖయ్యూం, హఫీజ్, జానీ, అక్బర్, నరేందర్, ఫోటో స్టూడియో రాజు, శ్యామ్, భగవాన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అరుణలత, సుజాత, లక్ష్మి, శ్రీధర్ రెడ్డి, రామచంద్ర, రమేష్, మధుకర్ రెడ్డి, నరేంద్ర, రాజు (131 డివిజన్ దళిత సంఘాల చైర్మన్) మరియు పలు కాలనీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

- మహిళలు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ లో జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ చైతన్య సదస్సు ఆదివారం ఘనంగా జరిగింది ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గ భవాని పాల్గొని మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ముందుకెళ్తున్నప్పటికీ ఇంకా మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోషల్ మీడియా రూపంలో మహిళలు అనేక సమస్యలు పెరుగుతున్నాయని, ప్రధానంగా వారు పనిచేసే ప్రాంతాలలో సరైన సౌకర్యాలు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళ అక్రమ రవాణా వంటి అనేక దాడులు ఇంకా మహిళలపై జరుగుతున్నాయని వాటిని కట్టడి చేయడం కొరకు కఠిన తరమైన చట్టాలను చేయాలని కోరారు. బయట మహిళా చైతన్యం కలిగించేలా కార్యక్రమాలను ప్రభుత్వాలు రూపొందించాలని కోరారు. ఈ మహిళా చైతన్య సదస్సులో జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి నీరజ , కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి సుజాతనగర్ మండల ఎంఈఓ లీలా సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహిళా చైతన్యం పెరగాలని, సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల ఆర్థోపెడిక్ వైద్యులు వైస్ శ్రావణి మాట్లాడుతూ ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉండడానికి తీసుకోవలసిన ఆహారం వంటి విషయాలను వివరించారు. ఈ సదస్సు సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు గెలుపొందిన విజేతలకు బహుమతులు హాజరైన అతిథుల చేత అందించారుఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, మహిళా ఉపాధ్యాయులు జానకి, వెంకటమ్మ, స్వర్ణలత, పద్మ, వసుంధర, భవాని, తులసి, వాలమ్మ, ఆర్ నాగ జ్యోతి, వెంకటమ్మ,రజియా బేగం,జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ డి దాసు, మండల బాధ్యులు రాందాస్, జి నాగేశ్వరావు, లక్ష్మణ్, ఎన్. కిరణ్,రాజారావు, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర..- జిల్లా కలెక్టర్

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



**మచిలీపట్నం మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు వివిధ రంగాలలో రాణిస్తూ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కోరారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు, మహిళా వ్యాపారవేత్తలు, మహిళా ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా రంగాలలో విజయం సాధించిన మహిళలకు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు మెగా చెక్కుల పంపిణీ చేశారు. వెయిట్ లిఫ్టర్ శిరోమణి, కయాకింగ్ జల క్రీడాకారిణి నాగిడి గాయత్రి, జిల్లాలోని పామర్రు, గన్నవరం ప్రాంతాలకు చెందిన వ్యాపారవేత్తలు యశస్వి, సుష్మా , యోగా ఉపాధ్యాయురాలు రేవతి తదితర విజయవంతమైన మహిళలు తమ జీవితాల్లోని అనుభవాలను పంచుకుని మహిళల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తగా ఎదగాలనే కోరిక, తపన కలిగి ఉండటం విజయానికి తొలిమెట్టు అని పేర్కొన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఉంటే విజయవంతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. మహిళలు వ్యాపారాలు చేస్తే పనిమీద వారికి ఎక్కువ ధ్యాస ఉంటుందని, ఓర్పు ఎక్కువ ఉండటం వల్ల వారు చేపట్టే పనిలో నాణ్యత ఉండి, ఫలితాలు గొప్పగా ఉంటాయని, నిలకడ తత్వం వంటి లక్షణాలు కలిగి ఉండటంతో వారు వ్యాపారంలో సులువుగా రాణిస్తారని అన్నారు. వారి నైపుణ్యాన్ని వస్తురూపంలోకి మార్చుకునే విధంగా కృషి చేయాలని, ఉత్పత్తులు విక్రయించుకునేందుకు మార్కెటింగ్ సౌకర్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మీకోసం మీరు సమయం గడపాలని, కొత్త విషయాలు నేర్చుకోవాలని, పట్టుదల తపనతో కృషి చేస్తే విజయం తథ్యం అని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాజస్థాన్ కు చెందిన కల్పనా సరోజ్, ఉమాదేవి వంటి ప్రముఖ వ్యాపారవేత్తల విజయ గాథలను సోదాహరణంగా వివరిస్తూ మహిళలలో స్ఫూర్తిని నింపారు.

## మహిళలే దేశాభివృద్ధిలో కీలకం

**- డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి**



**మచిలీపట్నం మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారని డిప్యూటీ కలెక్టర్, ఉయ్యూరు ఆర్డిఓ బి శ్రీదేవి అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నపూర్ణా వృద్ధాశ్రమంలో శనివారం రాత్రి మహిళా దినోత్సవం జరిగింది. మానవత మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మహిళల ప్రగతిపై డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి అన్నపూర్ణ , అన్నపూర్ణా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కరెడ్ల సుశీల మాట్లాడారు. ఈ సందర్భంగా వై జె ఆర్, డిఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి నాగజ్యోతి, బాలాజీ విద్యాలయం ప్రిన్సిపాల్ కొమరగిరి హిమబిందు, టీచర్ పి కళ్యాణి, ఆధ్యాత్మిక సేవా కార్యకర్త కోరే చిట్టి కుమారి, సంగీత విద్వాన్సురాలు అల్లాడ బాలా త్రిపుర సుందరి, యోగ మాస్టర్ వర్రే లీలావతి, కూచిపూడి నర్తకి శివలంక ఉషాకిరణ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి శ్రీ రామ్, దిట్టకవి వెంకటేశ్వర రావు, ముదిగొండ శాస్త్రి, సామా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మహిళా రైతు కూలీలకు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు అనంతరం, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సుజాతనగర్ లోని ఏడు పంచాయతీ లు కార్పొరేషన్ లో కలియడం వలన తాము ఉపాధి హామీ పని కోల్పోయామని,వాటి స్థానంలో వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు కృషి చేయాలని కార్పొరేటర్ను కోరాగా స్పందించి ,కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు .అనంతరం వారితో కలిసి భోజనాలు చేసి, ఆటా పాటా కార్యక్రమం నిర్వహించి మహిళా ఐక్యత చాటి చెప్పారు మహిళా కూలీలు ఎంతో ఆనంద ఉత్సాహంగా మునిగితేలారు

## మహిళా దినోత్సవం రోజు మహిళలకు తప్పని అగచాట్లు.

**భోజనం వసతిలో లోపం.**



**మచిలీపట్నం మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం మహిళా దినోత్సవంను ఆదివారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. మహిళల గొప్పతనాన్ని , అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి వక్తలు చాలా గొప్పగా ప్రసంగించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లు పై మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం రోజు , మహిళలకు భోజనం ఏర్పాట్లలో జిల్లా యంత్రాంగం విఫలమైందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. టేక్ ఏ వే లాగా చేతికి ఇవ్వటంతో ఎక్కడ తినాలో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితుల్లో మహిళలు మెట్ల పైన, చెట్ల కింద , పాత్రలను కడిగే ప్రాంతంలో భోజనం చేసారు. మహిళా దినోత్సవం రోజు మహిళకు సరైన గౌరవం దక్కలేదు అనటంలో ఇది ఒక చిన్న ఉదాహరణ. మహిళలను, మహిళా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజు గౌరవించాలని కోరుకుంటూ, మహిళా దినోత్సవం రోజు మహిళల కీర్తి కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భోజన వసతులు హుందాగా నిర్వహించి ఉంటే బాగుండు అని మహిళలు కోరుకున్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం సంపూర్ణంగా పురోగమిస్తోంది

**- సింధు ధాత్రినాథ్ గౌడ్**



**శేరిలింగంపల్లి,మార్చి 8 (వార్తాప్రభ):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనప్రియనగర్ ఫేజ్--1 అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద మహిళల ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింధు ధాత్రీనాథ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సింధు ధాత్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సమాజం సంపూర్ణంగా పురోగమిస్తుందని పేర్కొంటూ మహిళలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొండవీటి సునీత, సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గా లకు సత్కారం



**కోడూరు,మార్చి 8 (వార్తాప్రభ) :** మహిళా దినోత్సవం పురస్కరించుకుని కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు మరే గంగయ్య పర్యవేక్షణలో కోడూరు ప్రధాన సెంటర్లో జనసేన పార్టీలో పనిచేస్తున్న వీర మహిళలను ఘనంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.లింగా రెడ్డి పాలెం గ్రామ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గా, జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీతలను శాలువగప్పి ఘనంగా సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ కోడూరు మండలజనసేన పార్టీ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుండి కూడా వీర మహిళను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని సందర్భంగా తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజును గుర్తించి ఈ విధంగా అందరి మధ్య సన్మానించడం గర్వంగా, సంతోషంగా వుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు, లింగారెడ్డి పాలెం పిఏసిఎస్ అధ్యక్షులు పూత బోయిన కరుణ్ కుమార్,కోట సుబ్బారావు, సాలెం పాలెం నీటి సంఘాల అధ్యక్షులు బడే భవన్ నారాయణ, ముద్దినేని చంద్రరావు, కాగిత రామారావు, కోడూరు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు బడే గాంధీ,మల్లా వెంకటేశ్వరరావు పరిశే వెంకటేశ్వర్రావు, బచ్చు పూర్ణచంద్రరావు,బడే కృష్ణ, చిట్టిప్రోలు సుబ్బారావు ఉల్లి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు నేతల పాల్గొన్నారు

# పొందుగల లో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు

- మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్లావతు ప్రసన్నరాణి - స్వామి దంపతులు
- పొందుగల గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులను సన్మానించిన గ్రామ సర్పంచ్ గుగ్లోతు కోటమ్మ-రంబాబు దంపతులు
- పారిశుధ్య కార్మికులు,అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సచివాలయసిబ్బంది ,ఉపాధి హామీ పథకం సిబ్బంది కి ఘన సన్మానం
- గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ-రాంబాబు దంపతులను సన్మానించిన ఎంపీపీ ప్రసన్నరాణి- స్వామి దంపతులు







**మైలవరం(పొందుగల),మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం–2026 వేడుకలు ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలంలోని పొందుగల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్, జాతీయ అవార్డు గ్రహీత గుగులోతు కోటమ్మ-రాంబాబు దంపతుల ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం విశేషం.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి-స్వామి దంపతులు హాజరయ్యారు.గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తున్న సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సన్మాన సభ జరిగింది.ఈ సభ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ ప్రసన్న రాణి, గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ ముందుగా గ్రామపంచాయతీ పారిశుధ్య



కార్మికులను ఘనంగా సన్మానించారు.ఐదేళ్ల పాటు సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు పూలదండలు వేసి,శాలువలు కప్పి నూతన వస్త్రాలు, వాల్ క్లాక్ లను బహుమతిగా అందజే శారు.అలాగే గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ రెవిన్యూ అధికారులను,ఉపాధి హామీ పతకం సిబ్బందిని సన్మానించిన అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి తో కలిసి గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ ఘనంగా సత్కరించారు.వీరికి పూల దండలు అందించి శాలువాలు కప్పి వాల్ క్లాక్ లను, షీల్డ్ లను అందజేశారు.తదుపరి పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ-రాంబాబు దంపతులను ఘనంగా సన్మానించారు.అలాగే ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి-స్వామి దంపతులను గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ-రాంబాబు దంపతులు,ఉప సర్పంచ్ కృష్ణయ్య,గ్రామ పెద్దలు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళామణులకు ఘన సత్కారము



**అమలాపురం,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అమలాపురం లయన్స్ క్లబ్ తరపున వివిధ రంగాలకు చెందిన ఐదుగురు (5) మహిళా మణులను లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్ నందు సత్కరించారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూదా గణపతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి సర్ సి వి .రామన్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ మలపర్తి దుర్గాబాయి, డాక్టర్ జొన్నాడ శాంతి ప్రియ బిహెచ్ ఎంఎస్ ఎమర్జెన్సీ డ్యూటీ డాక్టర్ శ్రీనిధి హాస్పిటల్ పేరూరు సర్పంచ్ అరుణ కోటిపల్లి మాణిక్యం లను సన్మానించారు.అధ్యక్షులు లయన్ సుధా గణపతి తన ప్రసంగంలో మహిళలు ఆకాశమే హద్దుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని పురుషులతో పోటీ పడుతున్నారని, వారు భవిష్యత్తులో కూడా మరింతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. లయన్ రవణం వేణుగోపాల రావు మాట్లాడుతూ మహిళా మణులకు అన్ని రంగాలలో ప్రోత్సాహాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ బి వి. హనుమంత రావు కార్యదర్శి లయన్ జి. నాగేశ్వరరావు కోశాధికారి సీనియర్ లయన్ వరదా శ్రీరామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

-ఏ.ఎన్.ఆర్.కాలేజీ లో మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యక్రమాలు





**గుడివాడ,మార్చి 8 (వార్తాప్రభ) :** అక్కినేని నాగేశ్వరరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ.ఎన్.ఆర్.కళాశాల ఎం.బీ.ఏ. విభాగాధిపతి డాక్టర్ బోగ సువర్చల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బోగ సువర్చల సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంత కీలకమని పేర్కొన్నారు విద్య విజ్ఞానం సాంకేతిక రంగాలలో మహిళలకు సాధిస్తున్న విజయాలు యువతికి ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు విద్యార్థులు అందరూ తమ లక్షణాలను సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనిఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సమాన హక్కులు మరియు మహిళల అభివృద్ధి వంటి అంశాలపై వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు కాలేజీ మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థినిలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని వారి ప్రతిభ సమాజాభివృద్ధికి వినియోగించాలని కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. చివరగా మహిళల అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమైన తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆరిక రామారావు, కళాశాల కార్యదర్శి . కే.ఎస్.అప్పారావు, అధ్యక్షులు .ఎల్.ఆర్.కే ప్రసాద్,కోశాధికారి .పి .కృష్ణ ప్రసాద్ ,ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీవిద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ అధినేత చైతన్య రాజును సన్మానించిన అమలాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు



**అమలాపురం,మార్చి 8 (వార్తాప్రభ) :** ప్రపంచ తెలుగు మహా సభలు కిమ్స్ అధినేత చైర్మన్ చైతన్య రాజు ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణం వైనతేయ నది తీరమున పచ్చని పంట పొలాలు ఆనందాల పకృతి సోయగాలులతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు మహాసభలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ మహాసభలకు కవులు కళాకారులు ,సాహితీ వేత్తలు,మేధావులు, పత్రికా సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు ఈ మహాసభలలో పాల్గొని విజయవంతం గావించారు. అందరికీ పేరుపేరునా అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ, సభ్యులు అభినందనలు తెలుపుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తెలుగు సాహిత్యానికి వన్నెతెచ్చిన మహనీయుడు కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు, తనయులు వర్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కిమ్స్ చైర్మన్ చైతన్య రాజును ప్రత్యేకంగా అమలాపురం ప్రెస్ క్లబ్ తరపున అధ్యక్షులు, సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# హనుమాన్ జంక్షన్ లో మధురం రెస్టారెంట్ ను ప్రారంభించిన పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్





**హనుమాన్ జంక్షన్,మార్చి 8 (వార్తాప్రభ) :** పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన హనుమాన్ జంక్షన్ లో నేటి పరిస్థితుల కనుగుణంగా అధునాతన సాంకేతిక సౌకర్యాలతో మధురం రెస్టారెంట్ ను ఏర్పాటు చేయటం అభినందనీయమని అంతర్జాతీయ వ్యాపారవేత్త, విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ,లయన్, డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు.హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లో ఆర్.కే,బోర్వెల్స్ అధినేత,లయన్ మేడికొండ రామకృష్ణ,లయన్ మిక్కిలినేని మురళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ కే మధురం రెస్టారెంట్ ను పూజా కార్యక్రమాల అనంతరం డాక్టర్ పుట్టగుంట రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న హనుమాన్ జంక్షన్ లో మధురం రెస్టారెంట్ ఒక మధురానుభూతిగా మిగులుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు,గన్నవరం మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, రాష్ట్ర రోడ్ డవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్, సీనియర్ లయన్స్ నాయకులు మేడికొండ బుచ్చి బాపయ్య, బాపులపాడు ఎం పి పి యరగొర్ల నగేష్, జెడ్ పి టి సి కొమరవల్లి గంగాభవాని,స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, పెదపాడు మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, బాపులపాడు మండల వైఎస్ఆర్ సి పి అధ్యక్షులు నక్కా గాంధీ,హనుమాన్ దేవాలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు,మాజీ చైర్మన్ నందిగశీ స్వామి, పావులూరి రామారావు, కేతినీడి జైనేంద్ర కుమార్,అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ లయన్ గూడపాటి రత్నశేఖర్,తెలుగు దేశం టౌన్ పార్టీ అధ్యక్షులు లయన్ అట్లూరి శ్రీనివాసరావు,చెరుకూరి రాము,గన్నవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు,పుట్టగుంట మురళీ కృష్ణ, కూచిపూడి కిషోర్, వేగిరెడ్డి పాపారావు, వేగిరెడ్డి బాలాజీ,చిలకపాటి పండు,చెరుకువాడ ప్రసాద్,వేగిరెడ్డి నాని,ఎనికేపల్లి వేణు,కొల్లి వెంకట్రావ్,పొట్లూరి శ్రీధర్, లయనఅక్కినేని రాఘవేంద్రరావు,మొవ్వా వేణుగోపాల్,మైనేని సోభన్ బాబు,చలసాని రాజా,చలసాని రాజగోపాల్,మిక్కిలినేని ఈశ్వరరావు, మొవ్వా వేంకటేశ్వరరావు,లయన్ యలమంచిలి రవీంద్ర కుమార్, లయన్ వీరమాచినేని నాగయ్య , లయన్ ఈలప్రోలు చంద్ర శేఖర్ రావు చెన్నుబోయిన శివయ్య,భూమా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మగువకు వందనం.. సేవా నిరతికి అభినందనం!

- నూజివీడు జీపీహెచ్ఎస్ ప్లస్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- మహిళా ఉపాధ్యాయులను సత్కరించిన పురుష ఉపాధ్యాయులు

**నూజివీడు,మార్చి 8 (వార్తాప్రభ) :** సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రలు అనన్యసామాన్యమని, మాతృమూర్తిగా, భార్యగా, స్నేహితురాలుగా ఆమె అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని నూజివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయులు బి. అనురాధ పేర్కొన్నారు. ఆదివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అనురాధ మాట్లాడుతూ.. మహిళల త్యాగాలను, నిరంతర కృషిని గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి ఏటా మహిళా దినోత్సవాన్ని ఒక పండుగలా నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఆకాంక్షించారు.

**ఆదర్శంగా నిలిచిన పురుష ఉపాధ్యాయులు:** ఈ వేడుకల్లో ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులందరూ కలిసి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ అపూర్వ ఘట్టంపై స్టాఫ్ సెక్రటరీ బి. అనురాధ స్పందిస్తూ.. "సహోద్యోగినుల పట్ల గౌరవాన్ని చాటుతూ పురుష



ఉపాధ్యాయులు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయం. ఇది మన పాఠశాల కుటుంబం మధ్య ఉన్న ఐక్యతకు, పరస్పర గౌరవానికి నిదర్శనం" అని ప్రశంసించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పెడన ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**పెడన,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెడన ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ తదితర ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల వారు స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు ఏర్పాటు చేసిన స్త్రీల వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరము నందు పాల్గొన్న వివిధ రకముల స్త్రీల వ్యాధులతో బాధపడుతున్న 100 మంది మహిళలకు కొంకెపూడి అస్సిసి హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ వాణి ఫ్రాన్సిస్ ఎంబిబిఎస్ సిస్టర్ సునీత అసిస్టెంట్ మల్లేశ్వరి వైద్య పరీక్షలు నిర్వహించిన ఈ శిబిరం నందు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి 20వేల రూపాయల మందులను నిర్వాహకులు ఉచితంగా అందజేశారు.

**మహిళలకు చీరలు పంపిణీ !** శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి సభ్యులు మామిడి లక్ష్మి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ ప్రధాన కార్యదర్శి జవ్వాజి మాధవి శ్రీ వాసవి మాత భక్తురాలు సావిత్రి తదితరులు స్థానిక అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోని 50 మంది పేద మహిళలకు చీర జాకెట్ ముక్కలను శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అందజేశారు. ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ గుప్తా కార్యవర్గ సభ్యులు ఐ వి సురేష్ బాబు తాడేపల్లి రామకృష్ణ కొల్లిపర పవన్ కుమార్ సభ్యులు ఉదయగిరి గోపాల్ పెనుగొండ మామిల్లయ్య డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణే మా ధ్యేయం: చైతన్య రాజు

-వచ్చే ఏడాది జనవరిలో రాజమహేంద్రవరంలో 4వ ప్రపంచ తెలుగు మహాసభలు





**అమలాపురం,మార్చి 8 (వార్తాప్రభ) :** కోనసీమ ముఖద్వారం అమలాపురంలోని కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో ఆదివారం 3వ ప్రపంచ తెలుగు మహాసభల విజయోత్సవ సభ అత్యంత వైభవంగా జరిగింది. ఫిబ్రవరి 28, మార్చి 1 తేదీల్లో జరిగిన ఈ మహాసభలు అప్రతిహత విజయం సాధించిన నేపథ్యంలో, ఈ విజయానికి కారకులైన వారందరినీ గౌరవించేందుకు ఈ సభను నిర్వహించారు.

**అఖండ విజయం.. 50 వేల మంది భాగస్వామ్యం..** ఈ సందర్భంగా కిమ్స్ మరియు చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ శాసనమండలి సభ్యులు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన ఈ సభలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశ విదేశాల నుండి సుమారు 50 వేల మందికి పైగా తెలుగు భాషాభిమానులు హాజరై సభను దిగ్విజయం చేశారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సభలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,ఒరిస్సా రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మూడు నెలల పాటు కష్టపడి పోటీలు నిర్వహించిన తెలుగు పండితులకు, కవులకు. నిరంతరం శ్రమించిన కిమ్స్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ సిబ్బందికి, పోలీసు, పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

**చైతన్య సారస్వత పరిషత్' ప్రారంభం..** తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా చైతన్య సారస్వత పరిషత్ అనే నూతన సంస్థను స్థాపిస్తున్నట్లు చైతన్య రాజు ప్రకటించారు. ఈ సంస్థకు దేశ విదేశాలలోని ప్రముఖ సాహితీవేత్తలు సలహాదారులుగా వ్యవహరిస్తారని, వారి సూచనలతో తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. వచ్చే ఏడాది (2027) జనవరి రెండో వారంలో 4వ వార్షిక ప్రపంచ తెలుగు మహా సభలను రాజమహేంద్రవరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఆ సభల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా భాషా ప్రావీణ్యత పోటీలు నిర్వహించి,భారీ నగదు పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. సుమారు 400 మంది ప్రముఖులు పాల్గొన్న ఈ విజయోత్సవ సభలో తెలుగు భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, పెన్మత్సా జగ్గప్ప రాజు, నాని రాజు, బోనం సత్తిబాబు,మోకా వెంకట సుబ్బారావు, నల్లా పవన్ కుమార్, ఆర్ డి ఎస్. ప్రసాద్, కిమ్స్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో పోటీ పడాలి

## -లా సెక్రెటరీ శ్రీమతి ప్రతిభా భారతి

- బెజవాడ బార్ అసోసియేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.
- అతిథులుగా పాల్గొన్న న్యాయమూర్తులు.




**విజయవాడ,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బెజవాడ బార్ అసోసియేషన్ లో మహిళా కార్యదర్శి కుమారి కె అనురాధ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి లా సెక్రెటరీ శ్రీమతి ప్రతిభా భారతి , ఎనిమిదవ ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జి శ్రీమతి శ్రీ లక్ష్మి గారు, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రెహనా గారు, సీఎంఎం కోర్టు జడ్జి శ్రీమతి బెజవాడ రాధా కుమారి గారు, బెజవాడ బార్ అధ్యక్షులు శ్రీ ఏకే భాషా మరియు గవర్నింగ్ బాడీ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లా సెక్రెటరీ శ్రీమతి ప్రతిభ భారతి మాట్లాడుతూ అన్ని బార్ అసోసియేషన్ లలో కన్నా బెజవాడ బార్ అసోసియేషన్ లో మహిళా న్యాయవాదులు ఎక్కువగా ఉన్నారని, మహిళా న్యాయవాదులు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. అలాగే బార్ కౌన్సిల్ ఎలక్షన్లలో కూడా మొదటిసారిగా ఎక్కువ మహిళా న్యాయవాదులు పోటీకి వచ్చారని, అదేవిధంగా అన్ని రంగాల్లో మహిళలు పోటీ పడాలన్నారు. ఈ విధంగా మహిళ న్యాయవాదులు ముందుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపుకున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఏకే భాషా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు స్వయంకృషితో పైకి రావాలని అలాగే బెజవాడ బార్ అసోసియేషన్ లోని మహిళా న్యాయవాదులు హైకోర్టు సుప్రీంకోర్టులలో కూడా ప్రాక్టీస్ చేస్తున్నారని గర్వంగా ఉందన్నారు. అంతే కాకుండా బెజవాడ బార్ అసోసియేషన్ లోని మహిళా న్యాయవాదులు అందరూ తన తోబుట్టువులు లాగా భావిస్తూ వారికి ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన తను ముందుంటానని తెలియజేశారు. అదేవిధంగా మార్చి 8 మహిళా దినోత్సవం అంటే ఆశయం, ఐశ్వర్యం, విజయాలకి శుభ సూచకమని చెప్పారు. అదేవిధంగా మహిళా కార్యదర్శి కుమారి కే అనురాధ మాట్లాడుతూ ఈ విధంగా తనను ఈ సంవత్సరం మహిళా కార్యదర్శిగా ఎన్నుకొన్నరానీ, తన ఆధ్వర్యంలో ఈ మహిళా దినోత్సవం జరగటం చాలా సంతోషంగా ఉందని, బెజవాడ మహిళా న్యాయవాదులు అందరికీ తన రుణపడి ఉంటా అన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఇప్పుడే కాదు, తను పదవిలో ఉన్నప్పుడే కాదు, లేనప్పుడు కూడా ఎప్పుడు తాను వారికి అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ మహిళా న్యాయవాది అయిన సరళా బెనర్జీ, గవర్నింగ్ బాడీ సభ్యులు మరియు మహిళా న్యాయవాదులు లా సెక్రటరీ ప్రతిభా భారతిని ఘనంగా సన్మానించారు.

# చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం
- నూజివీడులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి




**ఏలూరు/ నూజివీడు, మార్చి 8 (వార్తాప్రభ) :** చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులో ఆదివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలను మంత్రి పార్థసారధి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల ఆర్థిక, సమాజిక, రాజకీయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. మహిళలకు అవకాశం, ప్రోత్సాహం అందిస్తే పురుషులకంటే ఎక్కువగా ఏ కార్యక్రమానైనా సమర్ధవంతంగా నిర్వహిస్తారన్నారు. ప్రపంచస్థాయి కంపెనీలలో పురుషులతో సమానంగా మహిళలు తమ సత్తాను చాటుతున్నారన్నారు. మంచి సమాజం రూపకల్పనలో మహిళల పాత్ర ప్రముఖమైనదన్నారు. రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రధానమైన స్వయం సహాయక సంఘాలను ఉద్యమ రీతిలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. ఒకప్పుడు కుటుంబానికే పరిమితమైన మహిళను అన్ని రంగాలలో ప్రధాన పాత్ర పోషించే స్థాయికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకువచ్చారన్నారు. మన మహిళలు ప్రపంచాన్ని ఏలే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. మన దేశంలోని మహిళలు ప్రపంచంలోనే నెంబర్ వన్ మహిళలుగా గుర్తింపు పొందారని, ప్రపంచ స్థాయి కంపెనలలో మహిళలు పురుషులకు ధీటుగా తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. భారతీయ మహిళలు మన దేశ సంస్కృతి, కుటుంబ వ్యవస్థలకు ఉత్తమమైన గుర్తింపును తీసుకువచ్చారన్నారు. కుటుంబాన్ని, పిల్లలకు చక్కగా తీర్చిదిద్దడంలో మహిళ పాత్ర ప్రముఖమైనదన్నారు. మహిళా సంక్షేమంలో భాగంగా డ్వాక్రా రుణాలు, స్త్రీ నిధి రుణాలు అందించడంతోపాటు, ప్రభుత్వ ఇళ్ల స్థల పట్టాలను కూడా మహిళల పేరుమీదే రిజిస్టర్ చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని, ముఖ్యంగా తమ ప్రాంతంలో కళాశాలలు లేని విద్యార్థినులు దగ్గర ప్రాంతాలలోని కళాశాలలో ఉన్నత విద్యలు అభ్యసించేందుకు స్త్రీ శక్తి పథకం ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. మహిళల సంక్షేమంతో పాటు,మహిళల హక్కులను పరిరక్షణ , మహిళల భద్రతకు కూడా ముఖ్యమంత్రి ప్రాధాన్యతను ఇస్తున్నారని, మహిళలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టేవారికి, మహిళలలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి అదే ఆఖరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి హెచ్చరించారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మహిళల భద్రతకు గర్భస్థ లింగ నిర్ధారణ నివారణ చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటివి అమలు చేస్తున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కుటుంబాన్ని చక్కగా నిర్వహిస్తూ, పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నదని , మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా రుణాలు మంజూరుతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో జెడ్పి సిఈఓ శ్రీహరి, మునిసిపల్ చైర్ పర్సన్ రామినేని త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మండలాధ్యక్షురాలు ఆరెపల్లి శిరీష, జెడ్ పిటిసి కృష్ణంరాజు, మునిసిపల్ కమిషనర్, తాసిల్దార్, ఎంపిడిఓ, డిఆర్డి ఏ, ఐసిడిఎస్, తదితర శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మంత్రి పార్థసారధి పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను దుశ్శాలువా, మెమెంటోలతో మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా 286 స్వయం సహాయక సంఘాలకు సుమారు. రూ.36 కోట్ల రుణాలు చెక్కును, జిల్లా నూజివీడు పట్టణంలో 31 మంది బాధిత కుటుంబాలకు సుమారు. రూ.15 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రివర్యులు కొలుసు పార్థసారధి అందజేశారు.

# ఉపాధి హామీ పథకం మహిళా కూలీలకు ఘన సన్మానం

- మహిళా కూలీలను సన్మానించిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి




**జి.కొండూరు,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం -2026 సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార స్వామి జిల్లా పార్టీ కిసాన్ మోర్చా నేతలతో కలిసి చెవుటూరు గ్రామ శివారులో పొలం గట్టు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా కూలీలను చిగురుపాటి కుమార స్వామి ఘనంగా సత్కరించారు.ఏ వి ఆర్ జనరల్ క్లినిక్ డాక్టర్.ప్రకాష్ అండ్ డాక్టర్.నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మహిళా కూలీలు అందరికీ బిపి, షుగర్,కొలెస్ట్రాల్, హెచ్ బిఎ1సి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార స్వామి ముందుగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశా రు. దేశంలోని మహిళ లు ఎంతో ఉన్నతమైన పదవులలో ఉన్నారని తెలిపారు.నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకొని మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకు లు రేగళ్ల ఘునాథరెడ్డి,కూనాల యుగంధర్, వుయ్యూరు నరసింహారావు, పయ్యావుల జయలక్ష్మి,రామారావు,డాక్టర్ ప్రకాష్, డాక్టర్ బి. పూజిత,వేయుల కొండ వెంకటేశ్వరరావు, పటాపంచల నరసింహారావు, కె.శ్రీదేవి, చెవుటూరు గ్రామ సర్పంచచ్ పిన్నిబోయిన శ్రీదేవి ఉమ్మడి వెంకటస్వామి (అబ్బాయి), వెంకటేశ్వర రావు, నాగిరెడ్డి, సుబ్బారావు,తుపాకుల శ్రీను, గురునాథం, అత్తలూరి రవి, కోటిరెడ్డి,బొమ్మ దేవర రత్నకుమారి, శ్రీనివాసరావు, మోహన రావు, దొడ్డా నాగ రాజు, కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు

# గ్రామస్తుల సహకారంతో పొందుగల గ్రామాన్ని ఢిల్లీ స్థాయిలో నిలబెట్టగలిగాను-కోటమ్మ

- మహిళలు నిజంగా మహారాణులే-ఎంపీపీ ప్రసన్న రాణి
- పదవీకాలం ముగిస్తున్న వేళ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ గుగులోతు కోటమ్మ






**జి.కొండూరు,మార్చి 8 (వార్తాప్రభ) :** గ్రామస్తులు పంచాయతీ పాలకవర్గ సభ్యుల సహాయ సహకారాలతో పొందుగుల గ్రామాన్ని ఢిల్లీ స్థాయిలో నిలబెట్టగలిగానని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల పరిధిలోని పొందుగల గ్రామ సర్పంచ్, జాతీయ అవార్డు గ్రహీత గుగులోతు కోటమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026 సందర్భంగా పొందుగల గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కోటమ్మ-రాంబాబు దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాలకవర్గ సభ్యులు గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు వివిధ శాఖల మహిళా అధికారులకు పెద్ద ఎత్తున సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి హాజరయ్యారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లెల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ కోటమ్మ మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కాలంలో గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సహకరించిన పంచాయతీ పాలకవర్గ సభ్యులకు, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి, గ్రామస్తులకు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మీ అందరి సహాయ సహకారాలతో ఢిల్లీలో అవార్డు అందుకున్నానని ఇది నా అదృష్టంగా భావిస్తు న్నానని కోటమ్మ తెలిపారు.నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపించిన తన భర్త గుగులోతు రాంబాబు కృతజ్ఞతలు తెలియజే శారు.గ్రామస్తుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, జాతీయస్థాయిలో గౌరవం దక్కడం సంతోషంగా ఉందన్నారు.

**మహిళలు నిజంగా మహారాణులే:ఎంపీపీ ప్రసన్న రాణి..** సృష్టికి మూలం మహిళ అని,మహిళలు నిజంగా మహారాణులేనని మైలవరం ఎంపీపీ ఇస్లావతు ప్రసన్నరాణి అన్నారు.కష్టాలు, సుఖా లు వచ్చిన, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మహిళలు తమ మనసుల్లోనే దాచుకుంటారని అలాని మహిళలను గౌరవించాలన్నారు. పొందుగల గ్రామాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల పరిషత్ నుంచి గ్రామ అభివృద్ధికి నిధులు కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు.కాబట్టే పొందుగల గ్రామం పేరు ఢిల్లీ స్థాయికి వెళ్లిందన్నారు.పొందుగల గ్రామానికి మొదటి మహిళా సర్పంచ్ కోటమ్మ కావటం గర్వకారణమన్నారు.అలాగే మాజీ జెడ్పిటిసి బాణావతి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ డొంకెను చలపతిరావు, ఉప సర్పంచ్ కృష్ణయ్య, టిడిపి గ్రామ పార్టీ నాయకుడు పండు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఎంఎస్ కె, ఏ ఎన్ ఎం, వార్డు సభ్యులు ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఇస్లావతు స్వామి, గుగులోతు రాంబాబు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# నూజివీడులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,మార్చి 8 (వార్తాప్రభ) :** చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గారు తెలిపారు. నూజివీడులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన మంత్రి గారు మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా సంఘాల ద్వారా రూ.38 వేల కోట్ల రుణాలు అందించామని, తల్లికి వందనం పథకం ద్వారా 67.20 లక్షల తల్లులకు రూ.10,090 కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 1.08 కోట్ల మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని, మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూజివీడు ప్రాంతంలో మామిడి పొడి, మునగాక పొడి పరిశ్రమలను మహిళలకు ప్రోత్సాహకంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల స్టాల్స్‌ను మంత్రి గారు పరిశీలించి మహిళలను అభినందించారు. వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను దుశ్శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా 286 స్వయం సహాయక సంఘాలకు సుమారు రూ.36 కోట్ల రుణాలు, 31 మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ.15 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి గారు అందజేశారు.

# పండగలు లేవు...కలెక్షన్స్ పైనే దృష్టి పెట్టండి -డి ఎల్ పి వో రాఘవన్

- జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి హౌస్ టాక్స్ పై వివరాలు సేకరించిన డి ఎల్ పి వో



**జి.కొండూరు,మార్చి 8 (వార్తాప్రభ) :** పండగ సెలవులంటూ ఏమీ లేవని కేవలం ఇంటి పన్ను వసూళ్లపైనే దృష్టి పెట్టాలని డి ఎల్ పి వొ రాఘవన్ ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో ఏటుకూరి బసవలింగేశ్వరరావు కు సూచించారు.ఆదివారం రాఘవన్ జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జరుగుతున్న ఇంటి పన్ను వసూళ్ళ పై ఆరా తీశారు. ఇప్పటివరకు మండలంలో 60 శాతం మాత్రమే హౌస్ టాక్స్, నీటి పన్నులు వసూలు అయ్యాయని మిగతావి ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్నించారు.ఎట్టి పరిస్థితిలో నూటికి నూరు శాతం హౌస్ టాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు.మండలంలో ఇంకా 1 కోటి 11 లక్షలు రూపాయలు పెండింగ్ బకాయి ఉందని సాధ్యమైనంత త్వరగా వసూలు చేయాలని సూచించారు.

**హౌస్ టాక్స్ కట్టని లిస్టులో ఉన్నవాళ్ళ పేర్లే ఎక్కువ :** హౌస్ టాక్స్,నీటి పన్ను కట్టని లిస్టులో ఎక్కువ శాతం ఉన్న వాళ్ల పేర్లు ఉన్నాయని సమాచారం.వీరిలో ఎక్కువ శాతం రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యా సంస్థలు, పెద్దమనుషులుగా చెలామని అవుతున్నవారు, పారిశ్రామికవేత్తలు ఎక్కువగా ఉన్నారు.అటు మైలవరం పట్టణంలోనూ ఇదే పరిస్థితి.జిల్లా ఉన్నతాధికారులు వీరి నుంచి పన్నులు వసూలు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే....! మరోవైపు ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లిస్తున్న వారిలో పేద,సామాన్య మధ్యతరగతి కుటుంబాలు వారే ఎక్కువ అని అధికారుల గణంకాలు చెబుతున్నాయి.

# నేతాజీ నగర్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్,మార్చి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నేతాజీ నగర్ కాలనీలోని మహిళలను ఘనంగా శాలువా కప్పి సత్కరించిన రాగం దయాకర్ యాదవ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ లు సత్కరించారు. ఈ సందర్భంగా రాగం దయాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రథమంగా మహిళలకు అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు సమాజ శక్తులుగా ఎదగాలని అన్నారు. ఒక కుటుంబాన్ని చక్కదిద్దే అపారమైన శక్తి సంపన్నులు, వారి అపారమేదస్సును దేశ అభివృద్ధి కోసం ఉపయోగించాలని అన్నారు. వారు దేశ అభ.ఈ కార్యక్రమంలో గంగమ్మ,, రజిత చిట్టెమ్మ లాల్రెడ్డి, రాధా రాణి రెడ్డి, జయ రెడ్డి, శారద, రాధిక, శిల్ప, లావణ్య యాదగిరి, యశ్వంత్ యాదవ్, రమేష్,,భాస్కర్, సాయి, సతీష్, నేతాజీ నగర్ కాలనీ పెద్దలు మహిళా సోదరిమల్లె యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని



మహిళా సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేసినారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# రచయిత్రి ఫరీదా కు ఎస్సై సత్యవతి అభినందనలు

డ్రగ్స్ మహమ్మారి పై ఏ సీప్ సౌండ్స్ పుస్తకం రచించిన ఫరీదా



**ఇబ్రహీంపట్నం, మార్చి 08 (వార్తా ప్రభ ప్రతినిధి):**రచయిత్రిగా సమాజం పట్ల బాధ్యత వహిస్తూ డ్రగ్స్ మహమ్మారిపై పుస్తకం రచించడం అభినందనీయమని తెలిపారు ఇబ్రహీంపట్నం ఎస్సై సత్యవతి తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రచయిత్రి మహమ్మద్ ఫరీదా రచించిన బుక్ ఆఫ్ ఏ సీప్ సౌండ్స్ పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు ఇబ్రహీంపట్నం ఎస్సై సత్యవతి. ప్రస్తుత సమాజంపై ముఖ్యంగా యువతపై డ్రగ్స్ మరియు మద్యపానం చూపుతున్న ప్రభావాలను పుస్తకంలో ఆవిష్కరించారు. అదేవిధంగా డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఏ విధంగా నష్టపోతున్నాయో, ముఖ్యంగా మహిళలు ఆవేదనను పరిశీలించి వాస్తవ రూపంలో అందించారు రచయిత్రి ఫరీదా. మహిళలు సమాజం పట్ల తమ వంతు బాధ్యత వహించాలని, ఫరీదా లాంటి మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై సత్యవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు సిద్దిక ఆయేషా,సిపిఎం నాయకులు బాషా, నారాయణ,ముస్లిం మహిళలు తబస్సుం, మహమ్మద్ వహీదా, సుహానా పాల్గొన్నారు.

## నల్లచెరువు బాధితులకు న్యాయం చేయకుండా సీఎం ప్రారంభోత్సవం ఎందుకు..? - మాధవరం కాంతారావు

**కూకట్ పల్లి,మార్చ్8(వార్తాప్రభ):** కూకట్ పల్లి నల్లచెరువు బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో కేసు వేసిన నేపథ్యంలో బాధితుల పక్షాన అనుకూల తాత్కాలిక కోర్టు ఆదేశాలు ఉన్నాయని కూకట్ పల్లి బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తెలిపారు. అదే కాకుండా "హైడ్రా"పై కోర్టు ధిక్కరణ ప్రొసీడింగ్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం, ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టిన తరుణంలో న్యాయవ్యవస్థ ఒక్కటే మనకు, మన సమాజానికి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నిజమైన కబ్జాలను అడ్డుకోలేక ధనిక వర్గాలకు కొమ్ముకాస్తూ,పేదల ఇళ్లను కూల్చే హైడ్రాకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రారంభోత్సవం చేసే నైతిక హక్కు లేదని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హైడ్రా అరాచకాలు పెరిగాయని,అసమర్థ పాలన కొనసాగుతోందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడా కనిపించడంలేదని,చెత్త తొలగించే వ్యవస్థ సరిగా లేదని, దోమల నివారణ చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, ప్రకటించిన 6 గ్యారంటీలలో ఒక్కటి మాత్రమే అమలు చేశారని, మిగతా 5 గ్యారంటీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కూకట్పల్లి ప్రజలకు సమాధానం చెప్పకుండా సీఎం ప్రారంభోత్సవానికి రావడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా భయంతో ఇల్లు కోల్పోతామేమో అన్న ఆందోళనతో ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మకు ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు.కూకట్ పల్లి ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పి సీఎం ప్రారంభోత్సవానికి రావాలని, లేకపోతే కార్యక్రమాన్ని అడ్డుకుంటామని మాధవరం కాంతారావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీసంపటాలమ్మ తల్లి అమ్మవారి గ్రామసంచారం.



**చల్లపల్లి : అవనిగడ్డ: మార్చి 8(వార్తాప్రభ ప్రతినిధి)**చల్లపల్లి గ్రామదేవత, చల్లనితల్లి శ్రీసంపటాలమ్మ తల్లి అమ్మవారి గ్రామసంచారం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. తొలుత ఆలయంలో పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు – కమల దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పువాయిద్యాల నడుమ అమ్మవారి ఘటం బిందెను చల్లపల్లి పూర్ణ శిరసున ఉంచుకుని ఆలయం నుంచీ బయటకు తీసుకురాగా, పుట్టింటి వారు, భక్తులు వెంటసాగగా భారీ ఊరేగింపుగా తొలుత పడమరవీధిలోని పుట్టింటివారైన పత్తిపాటి వారి ఇంటికి వెళ్లింది. పుట్టింటి వారు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి పూజలు చేయగా, తిరిగి ఆలయానికి రాగా..అక్కడి నుంచీ గ్రామసంచారం ప్రారంభమైంది. అమ్మవారు ప్రతిఏటా గ్రామసంచారం చేయటం ద్వారా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు లంక కొండలు, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు(మునసబ్), పత్తిపాటి రత్నం, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు ప్రశంస పత్రము అందుకున్న ఏపిఎం




**రౌతులపూడి వార్తా ప్రభ 8 మార్చి 26** రౌతులపూడి మండలం వెలుగు ఏపీ ఎం తో సహా సిబ్బందికి మండలంలో ఉన్న ఆయా గ్రామ మహిళ సంఘాలకు విశిష్ట సేవలు అందించడంలో మంచి ప్రాముఖ్యత లభిస్తూ జిల్లా అధికారులు ప్రశంస పత్రం అందజేశారు ఏపీఎం మాట్లాడుతూ తద్వారా రాబోయే రోజుల్లో మరెన్నో సేవల కొరకు మంచి కృషి చేయాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే ఆయా గ్రామ మహిళ సంఘాల సేవలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రశంస పత్రం ఇవ్వడం జరిగిందని జిల్లా ప్రభుత్వ అధికారులకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు

# హనుమాన్ నగర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలే సృష్టికర్తలు మహిళలు లేనిదే సృష్టి లేదు**
**మహిళలను సన్మానించిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**



**కూకట్ పల్లి,మార్చ్ 8(వార్తాప్రభ):**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ లో మహిళా సంఘాలు,మహిళ నాయకురాలు లుతో కలిసి ఏం.విఠల్,టి నర్సింలు వారిని శాలువతో సన్మానించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీ. నర్సింలు మాట్లాడుతూ మహిళలు లేనిదే మానవ సృష్టి లేదని సృష్టి ఉన్నంత వరకు మనం వారికి రుణపడి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎం.విఠల్,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు మహిళలు లలిత,షహీన్ బేగం, రాజేశ్వరి,అనిత,సునీత మహిళా సంఘం నాయకురాలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావు సత్కరించిన కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్





**మచిలీపట్నం :మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిత్రకళ తపస్వి, ప్రముఖ చిత్రకారుడు, కళాకారుడు దామర్ల రామారావు జన్మదిన సందర్భంగా మచిలీపట్నంలో ఆదివారం సన్ స్టార్ పాఠశాలందు ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే రాంజీ, రిజిస్టర్ ఉషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతలు గాంచిన పలువురిని అత్యంత ఘనంగా సత్కరించారు. ప్రముఖ కథ ,నవల రచయిత, ఆంధ్రప్రభ మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్ నందం రామారావు

# జనసేన పార్టీ వీర మహిళ విభాగం అన్ని రాజకీయాల పార్టీలకు ఆదర్శం

**ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్**



**విజయవాడ పశ్చిమ మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కృష్ణా పెన్నా రీజియన్ కో ఆర్డినేటర్ రావి సౌజన్య ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ వారి సతీమణి విజయలక్ష్మి, విజయవాడ సిద్ధార్థ ఇనిస్ట్యూట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ యార్లగడ్డ పావని, సామాజికవేత్త కొర్రెల సాయి ప్రియ వర్ధన్, హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కటింగ్, జనసేన పార్టీకి చెందిన వీర మహిళలకి శాలువాలుతో పాటు ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు జనసేన పార్టీ ఆశయాల్లో భాగంగా మహిళలకి గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ ఆవిర్భావం నుండి వీర మహిళా విభాగం పెట్టి మహిళలను ఎంతగానో గౌరవం ఇచ్చారని పేర్కొన్నారు. నేడు భారతదేశ రాష్ట్రపతిగా కూడా పనిచేస్తున్న ద్రౌపది ముర్ము కూడా ఒక్క మహిళే అన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నేడు సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకు వెళ్తున్నారనీ చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు. అన్ని రంగాల్లో కూడా మహిళలు తమ యొక్క ప్రతిభను చాటి చెబుతున్నారని ప్రశంసించారు. మహిళలకు గౌరవం ఉన్న చోటే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. జనసేన పార్టీలో పనిచేస్తున్న ప్రతి వీర మహిళకి కూటమి ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ రావి సౌజన్య మాట్లాడుతూ జనసేన పార్టీలో పనిచేస్తున్న వీర మహిళలని గౌరవించాలి అన్న ఉద్దేశంతోనే నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి కారణమైందన్నారు. ప్రజా సమస్యలపై జనసేన పార్టీ సిద్ధాంతాలపై వీర మహిళలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న పోరాటాలు మహిళలకు ఆదర్శవంతంగా నిలిచాయన్నారు. జనసేన పార్టీలో నామినేటెడ్ పదవుల్లో కూడా మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లాకి చెందిన జనసేన పార్టీకి చెందిన వీర మహిళా విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగాలిలిటిల్ గురూస్ కిండర్‌గార్డెన్ వార్షికోత్సవం పాల్గొన్న మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి.





**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 8):**హయత్‌నగర్‌లోని కుంట్లూర్ రోడ్డులో ఉన్న ఎం జె ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన లిటిల్ గురూస్ కిండర్‌గార్డెన్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్యతోనే ప్రారంభమవుతుందని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు ప్రతిభ చూపాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ అశోక్, ఇట్టబోయిన నర్సింహా తదితరులు పాల్గొన్నారు'

# గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీ లో క్రికెట్ కోలాహలం



**గుంటూరు, మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ ఫైనల్ సందర్భంగా ఆదివారం రాత్రి గుంటూరు గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీ లో క్రికెట్ కోలాహలం నెలకొంది.ఈ సందర్భంగా క్లబ్ హౌస్ లో 'ఫ్యాన్ పార్క్' ఏర్పాటయింది. కాలనీ వాసుల్లో ఆబాలగోపాలం ఎంతో ఆసక్తిగా క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. ఇండియా గెలవాలంటూ మ్యాచ్ తొలి నుంచి ప్రతి ఒక్కరూ కోరుకున్నారు.కమిటీ అధ్యక్షులు కందుల యుగంధర్ బాబు ఇతర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి సర్పంచ్.



**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 8):**తలకొండపల్లి మండలంలోని గౌరిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కళ్యాణ్ నాయక్ మరియు 8వ వార్డ్ సభ్యుడు కేతావత్ భాస్కర్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారు రమేష్ యాదవ్, వార్డు సభ్యులు బండారు స్వామి, బండారు జంపయ్య, జాల కృష్ణమ్మ, వసుపుల లవకుమార్, వసుపుల సురేష్, గుండ్రాతి పాండు గౌడ్, జాల మల్లేష్, కేతావత్ అమర్యా తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సీఐగా సుబ్రహ్మణ్యం

**- ట్రాఫిక్ సీఐగా డి.చంద్రశేఖర్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఎ.సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం ఇక్కడికి బదిలీపై వస్తున్నారు. ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ విజయవాడ స్పెషల్ బ్రాంచి సీఐగా బదిలీ అయ్యారు. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐగా డి.చంద్రశేఖర్ నియమితులయ్యారు. మైలవరం సీఐగా పనిచేస్తున్న ఈయన ఇక్కడికి బదిలీపై వస్తున్నారు. విజయవాడ మూడవ పట్టణ ట్రాఫిక్ సీఐ కె.కిషోర్ బాబు మైలవరం సీఐగా బదిలీ అయ్యారు.

# మహిళలే మహారాణులు

**మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి**



**విస్సన్నపేట మార్చి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో పద్మశాలి వీధిలో మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో మహిళలు వంట ఇంటికే పరిమితం అయ్యేవారని ఈనాడు చంద్రమండలానికి సైతం మహిళలు వెళ్లగలుగుతున్నారని ఆమె చెప్పారు. మహిళలే నేడు మహారాణులుగా వార్డు మెంబర్ నుండి గ్రామ సర్పంచ్ ఎంపీపీ జడ్పిటిసి జిల్లా పరిషత్ చైర్మన్ ముఖ్యమంత్రులు రాష్ట్రపతులు స్థాయికి ఎదుగుతున్నారంటే విప్లవాత్మమైన మార్పులే కారణమన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో విజినరీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కే పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాబు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని ) తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు రాష్ట్రస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు కూడా ప్రతి ఒక్కరూ మహిళా అభ్యుదయానికి కృషి చేస్తున్న వారెనని డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు పావలా వడ్డీకి డ్వాక్రా రుణాలు అందించిన గతంలో పసుపు కుంకుమల రూపంలో ప్రతి ఒక్క తెలుగింటి డ్వాక్రా ఆడపడుచుకు పదివేల రూపాయలు అందించిన మన చంద్రన్నకే చెల్లిందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు కార్పొరేషన్ రుణాలు అందించిన ఘనత వన్ అండ్ ఓన్లీ ఏపీ సీఎం సిబిఎన్ దేనని ఆమె తెలియజేశారు. రాబోయే కాలంలో మరెన్నో పథకాలు మహిళలకు అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు.

## వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభం.

**- చీఫ్ గెస్ట్ గా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 8):**వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి,ఆహారపు అలవాట్లు మరియు కాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 55 నుంచి 60 వేల వరకు కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నామని, ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే క్యాన్సర్ ముప్పును చాలా వరకు తగ్గించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చింతల రవికుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్లు నాగేందర్, కృష్ణ, ఆర్ఎంఓ జయమాల తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే సతీమణి మాధవికి ఘన సన్మానం.

**ఎల్బీనగర్/ వార్తప్రభ(మార్చి 8):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమనగల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, చైర్మన్ యాట గీత, తలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మాధవిని నగరంలోని వారి నివాస మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధవిని ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని మహిళలందరికీ ఎమ్మెల్యే మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

